



ఆర్‌ఎన్‌ఐ/2009/ 28733

స్థాపితం : 2003

# ఆంధ్రనాడు

తెలుగు దినపత్రిక

సంపుటి : 22 సంచిక: 220 తిరుపతి తేది : శుక్రవారం 11 జులై 2025 పేజీలు : 08 ధర : రూ.6 PUBLISHED FROM TIRUPATI, CHITTOOR, ANNAMAIAH, ANANTHAPUR DISTRICTS

## ఉద్యోగాల్లోకే కాదు..

- సిఎం చంద్రబాబు నాయుడు

# రాజకీయాల్లోకి రావాలి



- నాలెడ్జ్ ఎకానమీదే భవిష్యత్తు మెగా పేరెంట్స్, టీచర్స్-2 మీటింగ్‌లో సిఎం చంద్రబాబు
- పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వామ్యం కావాలి : లోకేష్

**అనంతపురం -ఆంధ్రనాడు, జూలై 10:**

నాలెడ్జ్ ఎకానమీదే భవిష్యత్ అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సత్యసాయి జిల్లా కొత్తచెరువులో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల - 2 ఆత్మీయ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ పాల్గన్నారు. తొలుత పాఠశాల పరిసరాలను లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రి పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. అనంతరం వనరుల సద్వినియోగం పాఠ్యాంశాన్ని విద్యార్థులకు సిఎం బోధించారు. సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ ఒక్క రోజే 61 వేల పాఠశాలల్లో 2.28 కోట్ల మంది ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం గిన్నిస్ రికార్డు అని చెప్పారు. 'విద్యార్థుల విషయంలో టీచర్లకే కాదు.. తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఉంటుంది. ఆడపిల్లల్ని చదివిస్తే ఏం వస్తుందని గతంలో అనుకునేవారు. మగ పిల్లల కంటే ఆడపిల్లలు తక్కువ కాదు. ఇద్దరిని సమానంగా చూసుకోవాలి. అందుకే ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చాం'. అని చంద్రబాబు అన్నారు. లోకేష్ విద్యార్థిగా ఉన్నప్పుడు తాను పేరెంట్స్ మీటింగులకు హాజరవ్వలేకపోయానని, తన సతీమణి భువనేశ్వరి మాత్రం తప్పకుండా సమావేశాలకు వెళుతూ ఉండేవారని చెప్పారు. ఆ రకంగా లోకేష్‌ను కేంబ్రిడ్జిలో చదుకునే విధంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఇక్కడ తల్లిదండ్రులు కూడా పిల్లల చదువులపై శ్రద్దపెట్టాలని సూచించారు. వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. పాఠశాలల్లో ఖాళీగానున్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్టు తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ఒక్క డిఎస్‌సిని కూడా గత ప్రభుత్వం నిర్వహించలేదని, టోఫెల్, ఐబి సిలబస్ పేరుతో గందరగోళ పరిచారని, రాష్ట్రాన్ని గంజాయి,

- మిగతా 2లో..






## విదేశీ పర్యటన నుంచి భారత్‌కు తిరిగి వచ్చిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ -ఆంధ్రనాడు, జూలై 10:**

విదేశీ పర్యటన ముగించుకుని నేడు ప్రధాని మోడీ భారత్‌కి తిరిగి వచ్చారు. జూలై 2 నుంచి 9 వరకు ప్రధాని మోడీ ఆరు దేశాల్లో పర్యటించారు. ఘనా, ట్రినిడాడ్, టొబాగో,అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో మోడీ పర్యటించారు. బ్రెజిల్‌లో రియో వేదికగా జరిగిన 17వ బ్రిక్స్ సదస్సుకి ఆయన హాజరయ్యారు. ఇప్పటివరకు భారత ప్రధానులెవ్వరూ ఘనా దేశంలో పర్యటించలేదు. తొలిసారి ప్రధాని మోడీ జూలై 2న ఘనా దేశంలో పర్యటించారు.

## ఢిల్లీలో భూకంపం

### - రిక్టర్ స్కేలుపై 4.1గా తీవ్రత గుర్తింపు

**ఢిల్లీ -ఆంధ్రనాడు, జూలై 10:**

ఢిల్లీ - ఎన్సీఆర్ ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున 4.1గా తీవ్రతతో భూకంపం సంభవించింది. కొద్ది సెకన్ల పాటు భూమి కపించింది. హర్యానా రోహతక్ వద్ద భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు. హర్యానాలోని ఝజ్జర్ జిల్లాలో ప్రకంపలు చోటు చేసుకున్నాయి. నోయిడా, గురుగ్రామ్‌లోని కార్యాలయాల్లో కూడా ప్రకంపనలు సంభవించాయి. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని మీరట్, షామ్లీ వరకు ప్రకంపనలు సంభవించాయి. భయంతో ఇండ్లల్లోంచి బయటకు పరుగులు తీశారు. ఆస్తి, ప్రాణ నష్టం గురించి ఇంకా వివరాలు తెలియలేదు.



# పేదరికాన్ని రూపుమాపే ఆయుధం విద్య

- పాఠశాలల అభివృద్ధిలో పూర్వవిద్యార్థులు భాగస్వాములు కావాలి
- నాణ్యమైన విద్య అందిస్తున్నాం మంత్రి లోకేష్
- త్వరలోనే కొత్త టీచర్ల నియామకం



**పుట్టపర్తి -ఆంధ్రనాడు, జూలై 10:**

ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా తాము చదువుకున్న పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములై విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జిల్లాపరిషత్ హైస్కూలులో నిర్వహించిన మెగా పిటిఎం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విజయం వెనక ఒక టీచర్ ఉంటారు. బ్లాక్ బోర్డ్ మీద చాక్ పీస్ తో అక్షరాలు రాసి ఛాంపియన్స్ ని తయారు చేస్తారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో చదువుతో పాటు జీవిత పాఠాలు నేర్పుతారు. స్టూడెంట్ ర్యాంక్ కొడితే టీచర్ కి ఆనందం, స్టూడెంట్ కి ఉద్యోగం వస్తే టీచర్ కి పండగ. అందుకే మనం ఎంత ఎత్తుకి ఎదిగిన మనకి పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను, మనం చదువుకున్న స్కూల్ ని జీవితాంతం మర్చిపోకూడదు. కొత్తచెరువు గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంది. జిల్లానే కాదు మన గ్రామానికి ప్రత్యేకత ఉంది. ఎన్టీఆర్ ను బర్తరఫ్ చేస్తే ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి ఇద్దరు పోరాడి ప్రాణాలు కోల్పోయారు.

**త్వరలోనే కొత్త టీచర్ల నియామకం**

నేటి పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడేలా కెజి నుంచి పిజివరకు పాఠ్యాంశాల్లో సమూల మార్పులు తెస్తున్నాం. గతంలో కేవలం 1200 మాత్రమే

- మిగతా 2లో..

## మామిడి రైతులపై తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు

- చంద్రబాబుపై జగన్ విమర్శలు
- మామిడి రైతులకు కష్టాలే లేనట్టుగా మాట్లాడుతున్నారు

**అమరావతి -ఆంధ్రనాడు, జూలై 10:**

మామిడి రైతుల సమస్యలపై నిరసన తెలుపుతున్న వారిని రౌడీషీటర్లుగా, అసాంఘిక శక్తులుగా చిత్రీకరిస్తున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయనకు మద్దతిస్తున్న ఎల్లో మీడియా సంస్థలు మరింతగా దిగజారి పోయా యంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి, ఆ మీడియాకు ఉన్న బాధ్యతారాహిత్యం, తేలికభావం ఈ వక్రీకరణలతో బయటపడిందని మండిపడ్డారు.

**బంగారుపాళ్యం ఘటనపై వక్రీకరణలా?**

బంగారుపాళ్యంలో తాను చేపట్టిన పర్యటనకు



ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా, వందల మందికి నోటీసులు ఇచ్చి నిర్బంధించినా వేలాదిగా రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారని జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వ తీరుపై

- మిగతా 2లో..

## మామిడికి మద్దతు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది

- 'బంగారు పాళ్యం వైసీపీ మామిడికాయ సినిమా'ను రక్తి కట్టించారు: షర్మిల
- తోతాపురి రైతుల కష్టాలపై ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆవేదన
- రైతుల సమస్యపై తక్షణం ఉన్నత స్థాయి కమిటీ వేయాలని డిమాండ్

**అమరావతి -ఆంధ్రనాడు, జూలై 10:**

రాష్ట్రంలో అధికార కూటమి, ప్రతిపక్ష వైసీపీ మధ్య "నువ్వు కొట్టినట్లు చెయ్యి, నేను ఏడ్చినట్లు చేస్తా" అన్నట్లుగా వ్యవహారం నడుస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. ఒకవైపు తోతాపురి మామిడి రైతులు ధరలు పతనమై



- మిగతా 2లో..

## మామిడి రైతులపై తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు

(మొదటిపేజీ తరువాయి)

రైతుల్లో ఉన్న ఆగ్రహాన్ని రాష్ట్రమంతా చూసిందన్నారు. ఈ క్రమంలో, తమకు జరుగుతున్న తీవ్ర నష్టాన్ని దేశం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో కొందరు రైతులు రోడ్లపై మామిడికాయలు పోసి నిరసన తెలిపారని, దీనిని నేరంగా చూపిస్తూ రైతులను, వారికి మద్దతిస్తున్న ప్రతిపక్షాన్ని దొంగలుగా చిత్రీకరించడం సిగ్గుచేటని అన్నారు. "మామిడి రైతులకు కష్టాలే లేనట్టు, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టు మీరు రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఉంటుందా? పాలకుడినని చెప్పుకోవడానికి చంద్రబాబుకు, పత్రికలమని చెప్పుకోవడానికి మీ ఎల్లో మీడియాకు సిగ్గుండాలి?" అని జగన్ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు.

**మీ చర్యలే నష్టాలకు నిదర్శనం**

మామిడి రైతులు నిజంగా కష్టాల్లో లేకపోతే, ప్రభుత్వం ఎందుకు కిలోకు రూ.4 ఇస్తామని ప్రకటించిందని జగన్ నిలదీశారు. ఫ్యాక్టరీలు కిలో రూ.8 చొప్పున కొనాలని దొంగ ఆదేశాలు ఎందుకు జారీ చేశారని ప్రశ్నించారు. తన పర్యటన ఖరారు కాగానే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఢిల్లీకి ఎందుకు పంపారని అడిగారు. కర్ణాటకలో కిలో మామిడిని రూ.16 కనీస మద్దతు ధరకు కొంటామని కేంద్ర ప్రభుత్వం, ఎన్డీయే భాగస్వామి జేడీఎస్ నేత కుమారస్వామికి లేఖ రాయడాన్ని ఆయన గుర్తుచేశారు. "ఒకవైపు రైతులు నష్టపోతున్నారని మీరే అంగీకరిస్తూ, ఆ నష్టాన్ని మేం ఎత్తిచూపితే మాపై, రైతులపై ఈ దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఎందుకు?" అని జగన్ నిలదీశారు.

**మా పాలనతో పోల్చుకోండి**

గత ఏడాది తమ ప్రభుత్వ హయాంలో మామిడికి కిలోకు రూ.25 నుంచి రూ.29 వరకు ధర లభించిందని, కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ధరలు దారుణంగా పడిపోయాయని జగన్ విమర్శించారు. ప్రతి ఏటా మే 15లోగా తెరుచుకోవాల్సిన పల్ప్ ఫ్యాక్టరీలను నెలరోజులు ఆలస్యంగా, అదీ కొన్నింటిని మాత్రమే ఎందుకు తెరిచారని ప్రశ్నించారు. "మీ గల్లా ఫ్యాక్టరీకి, మీ శ్రీని ఫుడ్స్‌కు మేలు చేయాలన్న ఉద్దేశంతోనే ఉద్దేశపూర్వకంగా దోపిడీకి ఆస్కారం కల్పించడం లేదా?" అని ఆయన ఆరోపించారు. కిలోకు రూ.2.5 నుంచి రూ.3కు రైతులు అమ్ముకుంటున్న దయనీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ, దీనిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

**అన్ని పథకాలకూ మంగళం పాడారు**

చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వరి నుంచి మామిడి వరకు ఏ పంటకూ కనీస మద్దతు ధర రావడం లేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో రూ.3 వేల కోట్లతో ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ నిధితో రూ.7,800 కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకున్నామని, ఈ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల బీమా వంటి పథకాలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఆర్బీకేలు, ఈ-క్రాప్, టెస్టింగ్ ల్యాబ్‌ల వంటి వ్యవస్థలను నిర్వీర్యం చేసి రైతులకు అండగా ఉండే ప్రతి కార్యక్రమాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని రైతులకు తోడుగా నిలబడాలని చంద్రబాబుకు జగన్ హితవు పలికారు.

## మామిడికి మద్దతు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది

(మొదటిపేజీ తరువాయి)

కన్నీరు పెడుతుంటే, మరోవైపు ఈ రెండు పార్టీలు రాజకీయ డ్రామాలకు తెరలేపాయని ఆమె సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు.

బంగారుపాళ్యంలో వైఎస్ జగన్ పర్యటనను ఆమె ఓ పెద్ద నాటకంగా అభివర్ణించారు. కూటమి ప్రభుత్వ దర్శకత్వంలో, పోలీసుల సహకారంతో ఈ "బంగారుపాళ్యం వైసీపీ మామిడికాయ సినిమా"ను రక్తి కట్టించారని ఎద్దేవా చేశారు. పరామర్శల పేరుతో వేలాది మందితో బలప్రదర్శన చేస్తుంటే, ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషించిందని విమర్శించారు. ప్రధాని మోదీకి జగన్ దత్తపుత్రుడు కావడం, వారి మధ్య అక్రమ పొత్తు ఉండటం వల్లే రాష్ట్రంలో ఆయనకు పూర్తి స్వేచ్ఛ లభిస్తోందని, అందుకే ఎలాంటి చర్యలు ఉండటం లేదని షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. తోతాపురి రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని షర్మిల దుయ్యబట్టారు. కిలోకు 16 రూపాయలు ఇస్తే తప్ప తాము కోలుకోలేమని రైతులు వేడుకుంటుంటే, మార్కెట్లో 4 రూపాయలకు మించి ధర పలకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాత్రం 12 రూపాయలు ఇచ్చి న్యాయం చేశామని అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు. ఇది రైతుల కోసం జగన్ చేస్తున్న పోరాటం కాదని, కేవలం డబ్బుతో కూడిన బలప్రదర్శన అని షర్మిల స్పష్టం చేశారు. రైతులపై జగన్ కనబరుస్తున్నది మొసలి కన్నీరేనని ఆమె వ్యాఖ్యానించారు. తోతాపురి రైతుల సమస్యలపై తక్షణం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, శాశ్వత పరిష్కారం చూపాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## శాంతి భద్రతల సమస్యలను సృష్టిస్తున్న జగన్ పర్యటనలు : నరసింహ యాదవ్



**తిరుపతి ప్రెస్ క్లబ్ – ఆంధ్రనాడు, జూలై 10 :** మాజీ ముఖ్యమంత్రి జగన్ తాను చేస్తున్న పర్యటనలు ప్రజల ముందు చేసే బల ప్రదర్శనలుగానే ఉన్నాయని, దీంతోపాటుగా ఆయా ప్రాంతాలలో శాంతిభద్రతల సమస్య సృష్టించడానికే ఆయన పర్యటనలు సాగుతున్నాయని యాదవ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ఎక్కడ నష్టపోకూడ దని ముఖ్యమంత్రి ఎంతో దూరదృష్టతో ఆలోచించి ఈసారి పెరిగిన తోతాపూరి మామిడి రకానికి సంబంధించి రైతును ఎలాగైనా ఆదుకోవాలని గుజ్జు పరిశ్రమలతో సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వం నుండి సబ్సిడీ రూపంలో రైతును ఆదుకుంటుంటే దాన్ని చూసి ఓర్వలేక మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తనకు అనుమతి ఇచ్చిన దానికన్నా ఎక్కువ సంఖ్యలో ఆ పార్టీ శ్రేణులను బంగారుపాళ్యం కు రప్పించి అలజడి సృష్టించి శాంతి భద్రతల సమస్య సృష్టించారన్నారు. నిరసన తెలపడానికి మామిడికాయలను రోడ్డుపై పోసి తొక్కించడం దేనికి సంకేతం అన్నారు. రైతు కోసం పాటుపడే వ్యక్తి అయితే ఇలాంటి పనులు చేస్తారా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా రంజక పాలన చూసి ఓర్వలేకనే ఎలాగైనా ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయాలని జగన్ రాక్షశానందం కలిగిన వ్యక్తిగా అప్పుడప్పుడు పర్యటనలు చేస్తూ సొంత పార్టీ కార్యకర్తల ప్రాణాలను బలి గొడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు ఓటు రూపంలో ఇచ్చిన తీర్పుతో జగన్ ప్రజలపై కక్ష పెంచుకొని ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం మామిడి రైతులకు ఇస్తున్నారన్న 16 రూపాయల గురించి రాష్ట్ర ప్రజలకు తప్పుదోవ పట్టిస్తూ అబద్ధపు ప్రచారాలను చేయడం ఇకనైనా మానుకోవాలన్నారు. ఒక మహిళా శాసన సభ్యురాలు గురించి తన పార్టీకి సంబంధించిన వ్యక్తి అసభ్యకర పదజాలంతో దూషించిన వారిపై ఎటువంటి వ్యాఖ్యలు జగన్ ఎందుకు చేయడం లేదని, మహిళలంటే వైసిపి నేతలకు ఎందుకు అంత కక్ష అని ప్రశ్నించారు. ఇకనైనా అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని జగన్ కు సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, కరాటే చంద్ర, సుబ్బు యాదవ్, హరి, రామారావు పాల్గొన్నారు.

# ఉద్యోగాల్లోకే కాదు.. రాజకీయాల్లోకి రావాలి

(మొదటిపేజీ తరువాయి)

డ్రగ్స్ కేంద్రంగా మార్చారని విమర్శించారు. లోకేష్ మాట్లాడుతూ.. పాఠశాలల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని చెప్పారు. ఓటమిని చూసి భయపడవద్దని, తాను కూడా 2019 ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయానని, పట్టుబట్టి 2024లో అక్కడే విజయం సాధించానని తెలిపారు. పిల్లలు కూడా కష్టపడి చదవితే విజయాలు సొంతమవుతాయని చెప్పారు. నైపుణ్యం పెంపుదల లీప్ పేరుతో ఏపి మోడల్ స్కూల్ ఎడ్యుకేషన్ తీసుకొస్తామని చెప్పారు. ప్రయివేటు బదులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ విసిరిన సవాలును తాను స్వీకరిస్తున్నా%ా% విద్యాశాఖ ద్వారానే కోటి మొక్కలు నాటుతాం అని తెలిపారు. సమావేశం అనంతరం సిఎం, మంత్రి లోకేష్ పుట్టపర్తికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి సత్యసాయి మహాసమాధిని చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ సందర్శించారు. సత్యసాయి ట్రస్ట్ సభ్యులు, అధికారులతో సిఎం సమావేశమయ్యారు. సత్యసాయి ట్రస్ట్, ప్రభుత్వం సంయుక్తంగా శత జయంతి వేడుకలను విజయవంతం చేద్దామని చెప్పారు. ట్రస్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని చెప్పారు.

# పేదరికాన్ని రూపుమాపే ఆయుధం విద్య

(మొదటిపేజీ తరువాయి)

వన్ క్లాస్ – వన్ టీచర్ పాఠశాలలు ఉండగా, ఇప్పుడు తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేలా 9,600 మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటుచేశాం. బ్యాగ్ బరువు తగ్గించేందుకు సెమిస్టర్ వారీగా పుస్తకాలను రూపొందించాం. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఎకౌంట్లలో ?10 వేల కోట్లు జమచేశాం. సమగ్ర అభ్యాసం, విద్యా నైపుణ్యాలను పెంచడమే లక్ష్యంగా చేసుకుని మేము (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) పేరుతో ఆంధ్ర మోడల్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను ప్రవేశపెట్టాం. దేశంలోనే అతిపెద్ద నియామకాలలో ఒకటైన మెగా డిఎస్సీని విజయవంతంగా నిర్వహించాం. ఆగస్టు నెలాఖరులోగా 16,347మందికి నియామక ఉత్తర్వులు అందజేయ బోతున్నాం.

**పేదరికాన్ని రూపుమాపే ఆయుధం విద్య**

పేదరికం నుండి బయటకు తెచ్చే ఒకే ఒక్క ఆయుధం విద్య అని మేము బలంగా నమ్ముతున్నాం. జ్ఞానం అంతిమ లక్ష్యం స్వేచ్ఛ సంస్కృతి అంతిమ లక్ష్యం పరిపూర్ణత జ్ఞానం అంతిమ లక్ష్యం ప్రేమ విద్య అంతిమ లక్ష్యం శీలం ఇది చెప్పింది భగవాన్ శ్రీ సత్యసాయి బాబా. గురుపౌర్ణమి రోజు భగవాన్ శ్రీ సత్యసాయి జిల్లాలో జరుగుతున్న ఈ మెగా పిటిఎం కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా జీవితంలో మరిచిపోలేని రోజు ఇది. ఏపి విద్యారంగ చరిత్రలోనే సరికొత్త రికార్డు మన మెగా పిటిఎం 2.0. నేను చదువుకునే రోజుల్లో మా స్కూలులో పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగేది. కానీ మా నాన్న బిజీగా ఉండటం వల్ల ఎప్పుడు హాజరయ్యేవారు కాదు. ఎప్పుడూ మా అమ్మే వచ్చేవారు. ఇప్పుడు దేవాంశ్ చదువుతున్న స్కూల్లో పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగితే వెళ్లడానికి నాకు కుదరడం లేదు, బ్రాహ్మణి వెళుతుంది. కానీ ఈ రోజు మా నాన్న, నేను ఇద్దరం లక్షల మంది పిల్లలు హాజరైన మెగా పిటిఎం 2.0కి వచ్చాం.

**నాణ్యమైన విద్య అందిస్తున్నాం**

మాతృ దేవో భవ అమ్మ అంటే రెండు అక్షరాలు కాదు కనిపించే దేవత. అమ్మ అంటే ధైర్యం. మనకి నడక నేర్పేది అమ్మ, మనకి బాధ్యత నేర్పేది అమ్మ. మన భవిష్యత్తు కోసం జీవితాన్ని త్యాగం చేసింది అమ్మ. ఇక్కడ ఉన్న తల్లులు అందరికి వందనం. అందుకే ముఖ్యమంత్రి కేవలం డబ్బులు ఇవ్వడం కాదు, గౌరవం నిలపాలని చెప్పారు. అమ్మను గుండెల్లో పెట్టుకొని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనే ఉంది. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వవిద్యను తయారుచేయాలని చెప్పారు. అందుకే పుస్తకాలు, యూనిఫాంలు, షూలు నాణ్యమైనవి ఇచ్చాం. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరిస్తే ఎటువంటి ఆర్థిక భారం ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, షూ, బెల్ట్, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారు, నాణ్యమైన విద్య అందిస్తున్నాం. చిన్నారులను బాయిలర్ కోళ్లలా కాకుండా వారి సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలు, పాటలు, యోగా అన్నీ నేర్పిస్తున్నాం. పది, ఇంటర్ ఫలితాల్లో మనవాళ్లు అద్భుతమైన ప్రతిభచాటారు, వారికి షైనింగ్ స్టార్స్ పేరిట అవార్డులు కూడా ఇచ్చాం.

**రాజకీయాలకు అతీతంగా విద్య!**

ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదు. రాజకీయాలు గేటుబయటే, పాఠశాలలో అడుగుపెట్టడానికి లేదు. విద్యావ్యవస్థలో రాజకీయాలు వద్దు%ా% ఫలితాలపై మాత్రమే దృష్టి పెట్టాలన్నది మా విధానం. గతంలో మాదిరి పార్టీ రంగులు, మా ఫోటోలు విద్యార్థులకు ఇచ్చిన పుస్తకాలు, వస్తువులపై ఎక్కడ కనిపించవు. స్కూల్స్ లో విద్యకు సంబంధించిన కార్యక్రమలు తప్ప ఏ ఇతర కార్యక్రమాలు చేయడానికి వీల్లేదని ఆదేశాలు ఇచ్చాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఒకే రోజు మెగా పిటిఎం నిర్వహించడం ఒక రికార్డు. 2.30 కోట్ల మంది పాల్గొనే అతి పెద్ద పేరెంట్ టీచర్ మీటింగ్ గా రికార్డ్ సృష్టించబోతోంది. ఉపాధ్యాయులు, తల్లి-దండ్రులు, విద్యార్థులను అనుసంధానం చేయడమే ఈ మెగా పిటిఎం లక్ష్యం. మెరుగైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. మన పిల్లల్లో అద్భుతమైన శక్తి ఉంది, దారి చూపిస్తే ప్రపంచాన్ని శాసిస్తారు, పిల్లలను ప్రయోజకులుగా మార్చే బాధ్యత తీసుకుంటా.

**తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలి**

ఉపాధ్యాయులు ఎంత చెప్పినా, పిల్లలు ఇంటికి వెళ్లిన తర్వాత తల్లి-దండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి. పిల్లలకి ఈ రోజు స్కూల్లో ఏం పాఠాలు చెప్పారు, హోంవర్క్ చేశారా,లేదా అనేది గమనించాలి. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని తెలియజేసే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్నాం. ఈ కార్యక్రమములో తల్లి-దండ్రుల నుండి అభిప్రాయాన్ని తీసుకుంటాం. ప్రధాని నరేంద్ర మోడీజీ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మపేరుతో ఒక మొక్క నాటాలని) పిలుపునిచ్చారు, నాకు అన్న సమానమైన పవనన్న కోటిమొక్కలు నాటాలని సవాల్ విసిరారు. ఆయన సవాలు నేను స్వీకరిస్తున్నా. ఒక విద్యాశాఖ ద్వారానే కోటిమొక్కలు నాటే బాధ్యత స్వీకరిస్తాం. గ్రీన్ పాస్ పోర్టులో మూడేళ్లపాటు మొక్క పరిరక్షణ వివరాలు పొందుపరుస్తాం. బాధ్యత పెంచేందుకే పిల్లలకు గ్రీన్ పాస్ పోర్టులు ఇస్తున్నాం. ఈ కార్యక్రమం లో భాగంగా సుమారు 45 లక్షల మంది విద్యార్థులతో మొక్కలు నాటిస్తున్నాం.

**కష్టమైన మార్గాన్నే ఎంచుకోండి**

జీవితంలో ఎల్లప్పుడూ కష్టతరమైన మార్గాన్నే ఎంచుకోండి. చిన్నచిన్న విషయాలకే విద్యార్థులు కుంగిపోకూడదు. ఎన్ని కష్టాలు ఎదురైనా జీవితంలో లక్ష్యసాధనకు ముందుకు సాగాలి. ఒక సబ్జెక్టులో ఫెయిలయ్యారని పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆ ఫెయిల్యూర్ మనలో కసి, పట్టుదల పెంచాలి కానీ, అధైర్యపడకూడదు. నాకు విద్యాశాఖ కేటాయిస్తున్నారనే వార్త రాగానే చాలా మంది శ్రేయోభిలాషులు ఫోన్ చేసి, ఆశాఖ తీసుకోవద్దని సలహా ఇచ్చారు. రోజూ తలనొప్పులతో కూడిన సంక్లిష్టమైన డిపార్ట్‌మెంట్ అని చెప్పారు. కానీ నేను ఎప్పుడూ సవాళ్లను ఇష్టపడతాను. నేను తొలిసారి పోటీకి ఎంచుకున్న మంగళగిరిలో టీడీపీ అంతకుముందు 37 సంవత్సరాలుగా గెలవలేదు. మొదటి ప్రయత్నంలో నేను ఓడిపోయాను, అయినప్పటికీ నేను అయిదేళ్లు ప్రజలకు సేవచేస్తూనే ఉన్నాను. ఫలితంగా గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్ని కల్లో నేను రాష్ట్రంలో మూడవ అత్యధిక మెజారిటీతో గెలిచాను. విద్యాశాఖ మంత్రిగా అద్భుతమైన సంస్కరణలు తెచ్చాం.

**విద్యాశాఖను సవాలుగా స్వీకరించా!**

ఇప్పుడు విద్యాశాఖ నా ముందున్న పెద్ద సవాలు. గత ఏడాది కాలంగా నేను ఈ శాఖలో నెలకొన్న ప్రాథమిక అంశాలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాను. నేను బాధ్యతలు స్వీకరించినప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన గణాంకాలు కూడా సరిగాలేవు. విద్యా మంత్రిగా నా ప్రయాణం అక్కడ నుంచే ప్రారంభమైంది. కెజి నుంచి పిజివరకు విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం. గతంలో చిక్కీల నుండి గుడ్లు, యూనిఫాంలు, పాఠశాల గోడల వరకు ప్రతిదీ రాజకీయ పార్టీ రంగులు, నాయకుల ఫోటోలతో నిండి ఉండేది. ఇప్పుడు మేము భారతీయ విద్యకు నిజమైన చిహ్నం అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు మీద అధిక-నాణ్యత గల విద్యా కిట్‌లను అందిస్తున్నాము. గతంలో చిక్కీలు, గుడ్లు, మధ్యాహ్నభోజనంలో నాణ్యత లేదు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం. గత పిటిఎం సందర్భంగా సిఎం సన్నబియ్యంతో భోజనం పెట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆయన సూచనమేరకు డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్నాం. విద్యార్థుల్లో పౌష్టికాహారం కోసం అన్నిప్రభుత్వ పాఠశాలలకు రాగి జావను ఉచితంగా అందిస్తున్న భగవాన్ శ్రీ సత్య సాయి ట్రస్ట్‌ను అభినందిస్తున్నాను.

**మహిళలను గౌరవించేలా పాఠాలు**

మొదటిసారిగా విలువ ఆధారిత విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావుని సలహాదారుగా నియమించాం. కాలం మారింది, విలువలు పడిపోయయి, విలువలతో కూడిన విద్య అందించాలని చంద్రబాబు చెప్పారు. చాగంటి కోటేశ్వరరావును కేబినెట్ ర్యాంకుతో సలహాదారుగా నియమించాం. ఎటువంటి సౌకర్యాలు అవసరం లేదని చెప్పారు. అటువంటి వ్యక్తి నాయకత్వంలో ప్రత్యేకంగా పుస్తకాలు తయారుచేసి అందిస్తున్నాం. సమాజంలో ఇప్పటికీ మహిళలపై దాడులు జరుగుతున్నాయి. మార్పు ఇంటినుంచే మొదలు కావాలి. గాజులు తొడుక్కువా, అమ్మాయిలా ఏడవొద్దు వంటి పదాలు వాడకూడదు. 1,2 తరగతుల టెక్స్ బుక్ లో ఇంటిపనుల బొమ్మలను చెరోసగం ఉండేలా చర్యలు తీసుకున్నాం.

మార్పు మన మనసు నుంచి, మన ఇంటినుంచి రావాలి. పాఠశాలల్లో విలువలను బోధించడానికి ఆయన ద్వారా ప్రత్యేక పుస్తకాలు, వీడియోలను అభివృద్ధి చేసి అందిస్తున్నాం. తరగతి గది స్థాయి నుండే మహిళల పట్ల గౌరవం పెంపొందించే పాఠ్యాంశాలను పొందుపర్చాం. పాఠశాలల్లో యోగా, క్రీడలను ప్రోత్సహించడానికి ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించాం. ప్రధాని నేతృత్వంలో ఒకేసారి 3లక్షలమందితో యోగాంధ్ర నిర్వహించి నిర్వహించి రికార్డు సృష్టించాం. టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ తెచ్చి 67,732 మంది ఉపాధ్యాయ బదిలీలు, 4,477 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాం.

**విసిలుగా విద్యావేత్తల నియామకం**

గత వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనాన్ని మేం తిరిగి ఇస్తున్నాం. లక్ష మంది ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు శిక్షణను అందిస్తున్నాం. విశ్వవిద్యాలయాలకు విసిలుగా రాజకీయాలకు సంబంధంలేని ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రఖ్యాత సంస్థల్లో పనిచేసిన విద్యావేత్తలను నియమిస్తున్నాం. ప్రాజెక్ట్ అక్షర ఆంధ్ర ద్వారా రాష్ట్రంలో నూరుశాతం అక్షరాస్యతకు కృషిచేస్తున్నాం.

## బట్టలు, బుక్స్ పంపిణీ


**తిరుపతి ప్రెస్ క్లబ్ – ఆంధ్రనాడు, జూలై 10 :** తిరుపతి కొర్లగుంట లోని సమర్థ సద్గురు శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో గరు పౌర్ణమి పురస్కరించుకొని ఉదయం నుంచి ధర్మకర్త జవ్వాజి శాంబశివయ్య ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష హాజరై శిరిడి సాయిబాబా పూజా కార్య క్రమంలో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం శ్రీ పద్మావతి వృద్ధాశ్రయానికి ,గుడి నిర్వాహకులు మహిళలకు శారీ,బ్లౌజులు, పురుషులకు పంచ టవల్స్, అదేవిధంగా ఏర్పేడు లోనియస్ ఓ యస్ పాఠశాలకు,రామచంద్రపురం మండలం బొప్పరాసిపల్లెలోని పాఠశాలకు,చంద్రగిరి మండలం పనపాకం లోని పాఠశాలకు బుక్స్ పలకలు,బలపం లను మేయర్ డాక్టర్ శిరీష చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ శిరీష మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గుడి ధర్మకర్త జవ్వాది సాంబశివయ్య సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు న్నాడని అందులో భాగంగా వృద్ధాశ్రయానికి బట్టలు బియ్యం పంపిణీ చేయడంతో పాటు ప్రతి సంవత్సరం ఒక్కొక్క ఏరియాలోని కొన్ని పాఠశాలలకు బుక్స్ పలక బల్ప ములను, వితరణగా అందజేస్తున్నారని అమె అన్నారు.దైవ కార్యక్రమం తో పాటు సేవా కార్యక్రమాలను అలవర్చుకున్న జవ్వాది సాంబశివయ్యకు ధన్యవాదాలు అన్నారు.ఇలాగే చేయాలన్నారు సేవా కార్యక్రమాలు చేయాలని అమె అన్నారు. అదేవిధంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని కూడా గుడి వద్ద నిర్వహించడం సంతోషదాయకమన్నారు. సాంబ శివయ్య సాయిబాబా భక్తుడైనందున తన సొంత స్థలంలో సొంతంగా



సాయిబాబా గుడి నిర్మించి తద్వారా సేవా కార్యక్రమాలను చేపట్టిస్తున్నా డని మేయర్ శిరీష అన్నారు.అంతకు ముందు ఉదయం సాయిబాబా మందిరంలో పూజ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్, చైర్మన్ గొల్ల నరసింహయాదవ్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జవ్వాజి గంగాధరం, పానేటి చెంగల్రాయులు,జవ్వాజి సురేష్, లోకనాథం, మధు, శైలజ, నీరజ, పద్మజ, శ్రవంతి,దీప,తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి సీనియర్ స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శివకుమార్ పై దాడి

### - పుంగనూరు పాత్రికేయులు ర్యాలీ నిరసన





**పుంగనూరు -ఆంధ్రనాడు, జూలై 10:** మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటనలో భాగంగా బంగారు పాలెంలో స్టాఫ్ ఫోటోగ్రాఫర్ శివ కుమార్ పై దాడి జరగడంతో గురువారం పుంగనూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పుంగనూరు ఎన్టీఆర్ సర్కిల్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేస్తూ శివ కుమార్ పై దాడి చేసిన వారిని వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారిపై కేసు నమోదు చేయాలని జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.దాడికి పాల్పడడానికి ప్రోత్సహించిన వారిపోయిన కూడా పోలీస్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వం జిల్లాల వారిగా కమిటీలను ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని పోలీస్ అధికారులను కోరారు .జరిగిన సంఘటన పై తగు చర్యలు తీసుకోవాలంటూ పుంగనూరు మండల తాసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు ప్రెస్ క్లబ్‌కు సంబంధించిన నాయకుడు సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

### - జాయింట్ కలెక్టర్ విద్యాధరి



**యాదమరి - ఆంధ్రనాడు, జూలై 10:** పిల్లల భవిష్యత్తు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యా దారి అన్నారు. గురువారం యాదమరి మండలం కోనాపల్లి ఎంపీ పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ లో జెసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉచితంగా అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకొని పిల్లలు మంచి పౌరులుగా ఎదగాలన్నారు. సెల్ ఫోన్ కు బానిసలు కాకుండా విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. దీంతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తరచు ఉపాధ్యాయుల వద్దకు వచ్చి చర్చించడం వల్ల పిల్లల యొక్క యోగక్షేమాలు తెలియడంతో పాటు వారి అభివృద్ధికి మంచి పునాది అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్థసారథి, ఎంఈఓ రుక్మిణి, హెచ్ ఎం, స్కూల్ కమిటీ ఛైర్మన్,ఉపాధ్యాయులు ,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలీసులు, పోలీసు వ్యవస్థను అందరూ గౌరవించాలి

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ నాయక్



**మదనపల్లి -ఆంధ్రనాడు, జులై 10:** పోలీసులు,పోలీస్ వ్యవస్థను అందరూ గౌరవించాల్సిందేనని మదనపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ నాయక్ పేర్కొన్నారు.బుధవారం మాజీ ముఖ్యమంత్రి,వైసిపి అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మామిడి రైతులను పరామర్శించడానికి బంగారుపాళ్యం పర్యటనకు విచ్చేశారు.తమ అధినేత రాకతో అక్కడికి వైసీపీ శ్రేణులు భారీగా చేరుకో వడంతో పోలీసులు అదుపు చేసేప్రయత్నం చేశారు.దీంతో కొందరు వైసిపి నాయకులు పోలీసులపై విమర్శలు చేస్తున్నారని,ఇది సమంజసం కాదన్నారు.వాస్తవానికి మాజీ ముఖ్యమంత్రి పర్యటనకు కొంతమందికి మాత్రమే అనుమతులు ఉన్నాయని చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ వివరించారన్నారు.అయితే అక్కడికి వేలాదిగా వైసిపి కార్యకర్తలు రావడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడమే కాకుండా,ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున వారిని వెనక్కి వెళ్లిపోవాలని సూచించామన్నారు.అయితే వారు పోలీసులు ఆదేశాలను బేఖాతరు చేయడంతో వైసిపి కార్యకర్తలను నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు.నిరంతరం ప్రజల రక్షణ,శాంతిభద్రతల పరిరక్షణ కోసం శ్రమిస్తున్న పోలీసులపై అసభ్య పదజాలం వాడటం మంచిది కాదన్నారు.ఎక్కువమంది కార్యకర్తలు చేరుకున్న సమయంలో ఏదైనా జరగరానిది జరిగితే అప్పుడు పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని,వీటిని అర్థం చేసుకొని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# “రాస్” ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**కరకంబాడి--ఆంధ్రనాడు, జూలై 10:** రాష్ట్రీయ సేవా సమితి (రాస్), వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం ఆశయాలకు అనుగుణంగా, రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ .వెంకటరత్నం ఆదేశానుసారం, రాస్ పొదుపు సంఘాల సంచాల కులు వి. నాగరాజు సూచనల-సలహాలు మేరకు కరకంబాడి,పరిసర గ్రామాల సంఘాల, వారి కుటుంబ సభ్యుల కొరకు, శ్రీవెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వారి సహకారం - సౌజన్యంతో హాస్పిటల్ మేనేజర్ వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఇందిరా నగర్ ,కరకంబాడి, రాస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించడం, ఈ శిబిరానికి విశేషమైన స్పందన లభించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వి . నాగరాజు తెలియజేస్తూ ఈనాడు అరవింద హాస్పిటల్ వారితో కలిసి నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ఎంతో మంది పేదల కుటుంబాలలో వెలుగులు నింపాలని తెలుపుతూ! నిరంతర సహకారాన్ని అందిస్తున్న హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

తదుపరి అరవింద్ హాస్పిటల్ మేనేజర్ వాసుదేవ రెడ్డి మాట్లా డుతూ ... రాస్ ద్వారా ఎన్నో శిబిరాలను విరివిగా నిర్వహి ంచడం జరుగు చున్నదని, ఈ శిబిరానికి విచ్చేసిన మహిళలు, పురుషులందరికీ అన్ని పరీక్షలను ఉచితముగా చేసి, కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించిన వారందరిని నేడు నేరుగా అరవింద్ కంటి ఆసుపత్రికి తీసుకుపోవడం జరిగిందని, రేపు ఆపరేషన్లు చేయడం జరుగు తుందన్నారు, ఈ సందర్భంగా రాస్ యాజ మాన్యానికి అరవింద్ హాస్పిటల్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్ కంటి ఆసుపత్రి డాక్టర్లు కె. సింధు బృందం, నర్సులు, శిబిర ఆర్గనైజర్ జీవన్ రావు, ట్రస్టీలు సుబ్బరత్నమ్మ, నిత్యసుధ,రాస్ సిబ్బంది గిరి,అన్బలగన్, వినోద్, ముఖేష్, ఇందుమతి , జ్యోతి, నాగమణి, స్వాతి, శంకరయ్య, క్లస్టర్ లీడర్లు, గ్రామస్తులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### గత ఐదేళ్ల వైసీపీ పాలనలో

# మామిడి రైతులకు ఒరిగింది శూన్యం

### - తోతాపురికి రూ.4 ప్రోత్సాహకం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

### - టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



**మదనపల్లి -ఆంధ్రనాడు, జులై 10:** గత ఐదేళ్ల వైకాపా పాలనలో మామిడి రైతులకు ఒరిగింది శూన్యమని,మామిడి రైతులకు పరామర్శ పేరిట మాజీ సీఎం జగన్ కొత్త నాటకానికి తెరతీశారని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు.గురువారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శి ంచడానికి మాజీ సీఎం జగన్ విచ్చేశారని,అది పరామర్శలాగా కాకుండా దండయాత్రలాగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేతగా మాజీ సీఎంకు పోలీసులు కొన్ని పర్యటనలకు అనుమతిలిస్తుంటే వాటిని దుర్వినియోగం చేస్తూ బలప్రదర్శనలు చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై పర్యటించే హక్కు ఉందని,అయితే వారి పార్టీ కార్యకర్తలతో కలిసి శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారన్నారు.

వాస్తవానికి గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ శ్రేణులను కనీసం రోడ్లపైకి రానివ్వలేదని గుర్తుచేశారు. ఎక్కడపడితే అక్కడ నిర్భంధించి,తప్పుడు కేసులు బనా యించారని గుర్తు చేశారు.అయితే తాము అలా వ్యవహరించడం లేదని ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై పర్యటించేందుకు అనుమతులు ఇస్తున్నామని,ఆ స్వేచ్ఛను వారు హరిస్తు న్నారన్నారు. బంగారుపాళ్యం రైతులను పరామర్శిం చడానికి వచ్చిన జగన్ అసలు సమస్యను పక్కనపెట్టి పార్టీ శ్రేణులతో బలప్రదర్శన చేయడం ఎంతవరకు సమంజ సమన్నారు.వాస్తవానికి దేశవ్యాప్తంగా మామిడి ధరలు పతనమ య్యాయని, మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పోతాపురి రకానికి రూ.4 ప్రోత్సాహకాన్ని మామిడి రైతులకు అండగా నిలుస్తోందన్నారు.అయినా మామిడి సీజన్ దాదాపు 80% పూర్తయిన అనంతరం ఆయన పరామర్శ పేరిట పర్యటించడం విడ్డూరంగా ఉందన్నారు.వీటిపైన మాజీ ముఖ్య మంత్రి ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు.ఒక రైతు రెండు ట్రాక్టర్ల మామిడికాయలను మార్కెట్ యార్డుకు తీసుకొస్తే, వైసిపి కార్యకర్తలు వాటిని కింద పడేసి తొక్కించారన్నారు. ఎక్కడైనా రైతులు టమోటా, మామిడికి గిట్టుబాటు ధర లేకపోతే రోడ్ల పక్కన పడవేస్తారని, మామిడికాయలను ఇలా కిందపడేసి తొక్కించిన చరిత్ర వైసీపీకి దక్కిందన్నారు.అంతేకాకుండా ఆంధ్రజ్యోతి పాత్రికేయుడిపై దాడి చేయడం అమానుషమన్నారు. వైసీపీ మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రోద్బలంతోనే ఈ దాడి జరిగిందని,వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఒక వైసీపీ కార్యకర్త కింద పడిపోతే జిల్లా ఎస్పీపై దురుసుగా మాట్లాడడం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అసలు రూపానికి నిదర్శనమన్నారు.ఎన్నికల్లో చిత్తుగా ఓడినా ఆ పార్టీ నాయకులు తీరు మారలేదని,ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మహిళా ఎమ్మెల్యేపై అసభ్యకరంగా మాట్లాడడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.

వైకాపా దౌర్జన్యాలు,అరాచకాలు కూటమి పాలనలో సాగవని, వాటిని పూర్తిగా అణచివేసేందుకు చర్యలు చేపడు తోదన్నారు. వైసిపి నాయకులు వ్యవహార శైలిని రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని, త్వరలోనే ఆ పార్టీ కనుమరుగయ్యే పరి స్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి జగన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇటువంటి విధానాలకు స్వస్తి చెప్పి,రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు మల్లికార్జున, గండికోట గణేష్ బాబు,మనోహర్ రెడ్డి,గాదె భాస్కర్, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఓపెన్ హార్ట్ సర్జరీ

### - ఎన్టీఆర్ వైద్య సేవతో ఉచితంగా గుండె సంబంధిత వైద్యసేవలు



**మదనపల్లి -ఆంధ్రనాడు, జులై 10:** పట్టణంలో ప్రసిద్ధిగాంచిన విశ్వ కిరణ్ ఆసుపత్రి నందు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అన్నమయ్య జిల్లాలో మొట్ట మొదటిసారిగా ఓపెన్ హార్ట్ సర్జరీ విజయవంతంగా నిర్వహించడం గర్వకారణంగా ఉందని డాక్టర్లు బృందం చంద్ర శేఖర్,హేమప్రియ,సులేమాన్ లు స్పష్టం చేశారు.గురువారం స్థానిక విశ్వ కిరణ్ ఆసుపత్రి నందు ఓపెన్ హార్ట్ సర్జరీ చేసుకున్న రవిచంద్రతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ల బృందం మాట్లాడుతూ ఈ నెల 4వ తేదిన అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన బాధితుడు రవిచంద్ర (60)కి వైద్య పరీక్షలు నిర్వహించి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.స్థానిక విశ్వ కిరణ్ ఆసుపత్రిలో మొదటిసారి అన్నమయ్య జిల్లా లో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ఎన్టీఆర్ వైద్య సేవ క్రింద అన్ని ఏర్పాట్లు చేసుకోని ఉచితంగా శస్త్రచికిత్స నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. ఇది విజయవంతంగా పూర్తి చేయడం అన్నమయ్య జిల్లా వైద్య చరిత్రలో రికార్డు అన్నారు.

ఇప్పటి వరకు ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం తిరుపతి, బెంగుళూరు, చెన్నై వెళ్ళి 4 నుండి 8 లక్షల రూపాయలు వరకు ఖర్చుచేసి చేయించుకోవడం సర్వసా ధారణమని, అలాంటిది పేదలకు అందుబాటులో మదన పల్లిలో ఉచితంగా సర్జరీ చేయడం చాలా గర్వంగా ఉందన్నారు. సర్జరీ పూర్తి చేసిన 4 రోజులకే రోగి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవడం తో గురువారం డిశ్చార్జ్ చేయడం జరిగిందని చెప్పారు. కావున ఈ అవకాశాన్ని నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఓపెన్ హార్ట్ సర్జరీ చేసుకున్న బాధితుడు డి.రవిచంద్ర (60) మాట్లాడుతూ.... తమది పుంగనూరు మండలం తాటిమా కులపాళ్యం అని,తాను లారీ డ్రైవరుగా పనిచేస్తుంటానని పేర్కొన్నారు. తనకు గుండెల్లో నొప్పిరావడంతో సంజీవిని ఆసుపత్రికి రాగా అక్కడి వైద్యులు పరీక్షించి సర్జరీ అవసరం ఉంటుందని సూచించడంతో విశ్వ కిరణ్ ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవను సంప్రదించగా అక్కడి వైద్యులు బృందం ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా సర్జరీ చేశారని తెలిపారు. తనకు పునర్జన్మను ప్రసాదించిన డాక్టర్ల బృందానికి ధన్యవాదములు తెలియజేశారు.

## అజ్ఞానాన్ని పారద్రోలి...
# విజ్ఞానాన్ని పెంచేవారే గురువులు

- వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్
- అమచెరువుమిట్ట షిర్డీసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మదనపల్లి–ఆంధ్రనాడు,జులై10:** మానవ జీవిత చరితార్థానికి, భగవదర్శనానికి బాటలు వేసే వారే గురువులు, గురువుని త్రిమూర్తి స్వరూపంగా భావిస్తామని మదనపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్అహమ్మద్ పేర్కొన్నారు. గురుపూర్ణిమ, ఆషాడ పూర్ణిమ,వ్యాసపూర్ణిమ,ఇలా ఏ పేరుతో పిలుచుకున్నా ఈ రోజు ఎంతో పవిత్రమైందని గురుపౌర్ణమి సందర్భంగా గురువారం మదనపల్లి శేషాచలనగర్ షిర్డీ సాయిబాబా ఆలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఆలయం వద్ద ఘనంగా స్వాగతం పలికారు.దర్శన ఎర్పాట్లు తోపాటు ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా గురువు విశిష్టతను నిస్సార్ అహమ్మద్ వివరించారు. గురువులకు గురువుగా ఖ్యాతి గడించిన మహ నీయుడు వ్యాసమహర్షి అని,ఆషాఢ పూర్ణిమను గురు పూజతో ఉత్సవం చేయటం భారతీయ సంస్కృతిలో భాగమైందని వెల్లడించారు.అజ్ఞానమనే చీకటిని తొలగించ్చినమనే జ్యోతిని వెలిగించేవారే గురువు,మనం జన్మించిన తరువాత మన కన్న తల్లిదండ్రులు ప్రథమ గురువులు కాగా మిగిలిన జీవితం మొత్తం మార్గనిర్దేశనం చేసేవారే గురువు అని,సమస్త ప్రకృతిలో నిండి జానాన్ని,ప్రేమను పంచటానికి గురువులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని,ఆ మహత్తర జ్ఞానాన్ని అందుకోవటానికి శిష్యులకు చిత్తశుద్ధి అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివారెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి,బయ్యారెడ్డి,మధు,కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## కాణిపాక ఆలయానికి బజాజ్ చేతక్ ఎలక్ట్రికల్ టూ వీలర్ విరాళం

- దాత శ్రీనివాస మోటార్స్ చిత్తూరు చివరత్నం రెడ్డి



**కాణిపాకం– ఆంధ్రనాడు, జులై 10 :** కాణిపాక స్వామి వారి ఆలయానికి టు వీలర్ విరాళం .కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానమునకు బజాజ్ చేతక్ ఎలక్ట్రికల్ టూ వీలర్ విరాళం సుమారు విలువ రూ.1,30,000లు, దాత శ్రీనివాస మోటార్స్, చిత్తూరు వారు జీవరత్నం రెడ్డి, ఆలయానికి విరాళంగా దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ కి అందజేశారు, ఈ కార్యక్రమంలో డీఈవో సాగర్ బాబు, ఏఈఓ లు కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, దేవస్థానం మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ ,టీచర్స్ కార్యక్రమం



**ఐరాల– ఆంధ్రనాడు ,జులై 10 :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ఐరాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమం. ఐరాల గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఐరాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ ప్రభుత్వ అధికారిక కార్యక్రమంను ప్రిన్సిపల్ కే .బేబీశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి అనేక సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు, ఐరాల ఎస్ ఐ నరసింహులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సీతాపతి నాయుడు, ఐరాల ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ నందకిషోర్ ,పూర్వ విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ డే

**జీ.డి.నెల్లూరు– ఆంధ్రనాడు, జూన్ 10:** జీ.డి.నెల్లూరు మండలం వేపంజేరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తల్లికి వందనం మెగా పేరెంట్స్ డే ప్రధానో పాధ్యాయులు మురళీ కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సందర్భంగా పాఠశాలలో తల్లిదండ్రులకి ప్రత్యేకమైన పాటల పోటీలు పెట్టి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథి అగ్రికల్చర్ జేడీ మురళీ కృష్ణ, ఎంపీడీవో కృష్ణ మహేష్ రెడ్డి చేతుల మీదుగా తల్లిదండ్రులకి బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ఉపా ధ్యాయుల బృందం ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన శిక్షణా తరగతులను ప్రదర్శించడం చాలా ఆనందంగా ఉందని తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లోకేష్ రెడ్డి, కేశవుల రెడ్డి, లోకనాథం నాయుడు, గీతా కుమారి, రమాదేవి, రాధిక, శివకుమార్, నాయక్, హరిప్రసాద్, సీఆర్పీ హరి, దాము పాల్గొన్నారు.





## ఘనంగా సుపరిపాలన తొలి అడుగులో ఇంటింటికి టిడిపి

- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి ఇన్చార్జి రామచంద్రారెడ్డి
- ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు



**పుంగనూరు –ఆంధ్రనాడు , జూలై 10:** రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పుంగనూరు పట్టణంలో ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు ఆయనకు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు సందర్భంగా పుంగనూరు పట్టణంలో మేలపట్ల నుండి దారి పొడవు నా టపాకాయలు పేలుస్తూ చల్ల రామచంద్రారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని జయ జయ ద్వానాలతో ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది మేలపట్ల నుండి భారీ బైక్ ర్యాలీతో ఎన్టీఆర్ సర్కిల్ మరియు ముడప్ప క్రాస్ మీదుగా తాజ్ మహల్ థియేటర్ వద్ద నాయకులు కార్యకర్తల ఆనందోత్సవాల మధ్య తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు ,అనంతరం గాంధీనగర్ వీధి ఉభేదోళ్ళ కాంపౌండ్ ప్రాంతాలలోసుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ద్వారా పథకాలను ప్రజలకు అందించిన విషయాన్ని స్వయంగా ఇంటింటికి తిరిగి ప్రజలను అడిగి తెలుసుకున్నారు, ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు , జనసేన నాయకులు ,బిజెపి నాయకులు , తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తునపాల్గొన్నారు.




## శాకాంబరి అలంకరణలో మరధాంబిక దేవి



**కాణిపాకం– ఆంధ్రనాడు జులై 10 :** ఆషాడ పౌర్ణమి పురస్కరించుకుని శాకంబరీ అలంకరణలో మరదాంబిక దేవి దుర్గాదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ప్రధాన దేవాలయము, శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం ఆషాడ పౌర్ణమి పురస్కరి ంచు కుని శాకాంభరి అలంకరణలో మరగదాంభికా దేవి, దుర్గాదేవి అమ్మవార్లు దర్శన మిచ్చారు, శ్రీమణి కంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచడం జరిగింది, ప్రధాన దేవాలయం నందు ధ్వజస్తంభం, అర్ధమండపం, అంతరాలయంలో కూరగా యలతో అలంకరణలు నిర్వహించారు, ఈ కూరగాయలను పలమనేరు, కర్ణాటక రాష్ట్రం వడ్డిపల్లి, కోలారు, ముల్బాగల్, బెంగళూరు, తమిళనాడు రాష్ట్రం హెూసూరు, ప్రాంతంలోని మార్కెట్ యాజమాన్యం వారు ఉచితంగా 20 టన్నుల కూరగాయలను దాతలుగా ఆలయానికి అందజేశారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచుల కిషోర్ , ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.


## ఏపీ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి జన్మదిన వేడుకలు



**కాణిపాకం– ఆంధ్ర నాడు జులై 10 :** ఏపీ రాష్ట్రం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జన్మదిన వేడుక. కాణిపాకంశ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి జన్మదినం సందర్భంగా స్వామి వారి సన్నిధిలో ఆయన పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీస్సులు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఈ.ఈ వెంకట నారాయణ, ఆలయ ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధుడికి రాళ్లతో కూడిన బంగారు విభూది పట్టి విరాళం

- సుమారు 140 గ్రాముల బరువు



**కాణిపాకం –ఆంధ్రనాడు ,జులై 10 :** వరసిద్ధుడికి రాళ్లతో పొదిగిన విభూదిపట్టి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి రాళ్లతో పొదిగిన బంగారు విభూది పట్టి విరాళం సుమారు బరువు 140. గ్రాములు, వీటి విలువ సుమారు రూ.14,00,000లు, అందజేసిన దాత చంద్రశేఖర్ వారి కుటుంబ సభ్యులు, యు.ఎస్.ఎ డాలర్స్ నివాస తులు దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్కి కార్యాలయంలో అందజేశారు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కళ్ళలో ఆనందం కనపడుతోంది

- అర్హులైనవారందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు డేరంగుల చంద్ర



**తంబళ్లపల్లి–ఆంధ్రనాడు, జూలై 10:** కూటమి ప్రభుత్వ ఏడాది సూపరిపాలనలో ప్రజల కళ్ళలో ఆనందం కనపడుతోందని తెలుగు యువత రాజంపేట పార్ల మెంటు ఉపాధ్యక్షులు డేరంగుల చంద్ర, మండలా ధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి అన్నారు.టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు గురువారం కూటమి నాయకులతో కలసి జుంజురుపెంట పంచాయతీ కమల వాండ్ల పల్లెలో సూపరిపాలనలో తొలి అడుగు–ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు.అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామాధ్యక్షుడు చంద్రమోహన్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి నాయుడు,పార్లమెంటు బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్,వార్డు సభ్యులు జగదీష్, సుధాకర్ రెడ్డి, జయరాం రెడ్డి, రామలింగారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్‌లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం



**నాగలాపురం - ఆంధ్రనాడు, జూలై 10:** నాగలాపురం పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్ రాష్ట్రస్థాయిలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.కస్తూరయ్య అధ్యక్షతన మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి మండల విద్యాశాఖ అధికారి బాబయ్య పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగలాపురం సర్పంచ్ సుధా చిన్న దొరై, ఎస్.ఎం.సి కమిటీ చైర్మన్ డి. అయ్యప్ప, వైస్ చైర్మన్ దీప, పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్.రామచంద్రన్ పాల్గొన్నారు. విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్, ప్రతి విద్యార్థికి ఒక మొక్కతో పాటు గ్రీన్ పాస్పోర్ట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధను గురించి వివరించారు. విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు, తల్లిదండ్రులకు ఆటలపోటీలు నిర్వహించిన బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, అన్బు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యకలాపాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కనిపించని తల్లిదండ్రులు



**సత్యవేడు - ఆంధ్రనాడు, జూలై 10:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న విద్యార్థిని తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశ కార్యక్రమం. ఈ కార్యక్రమం సత్యవేడు మండలం గాంధీపురం డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని తల్లిదండ్రులు తప్పక హాజరు కావాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. కానీ సత్యవేడు డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మాత్రం ఇందుకు విరుద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యుడు కోనేటి.ఆదిమూలం పాల్గొన్నారు. ఈ గురుకుల పాఠశాలలో అయిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సుమారు 550 నుండి 600 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో విద్యార్థినిలు అధికంగా ఉన్నారు. కానీ వారి తల్లిదండ్రులు మాత్రం హాజరు కాకపోవడంతో తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు హాజరవుతారని తెలిసి కూడా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కాలేదు. కొంతమంది విద్యార్థులను మీ తల్లిదండ్రులు రాలేదా అని ప్రశ్నించగా వారికి సమాచారం అందించలేదని, మరికొందరైతే తల్లిదండ్రులు మాకు గురుకుల పాఠశాల నుండి ఎలాంటి సమాచారం లేదంటూ మీడియాకు తెలియజేశారు. సత్యవేడు నియోజకవర్గం శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం వచ్చిన కార్యక్రమానికే విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించకుండానే కార్యక్రమం నిర్వహించిన ప్రిన్సిపాల్.

## మహాభారత ఉత్సవాలకు ధ్వజారోహణం



**రామచంద్రాపురం - ఆంధ్రనాడు, జూలై 10:** రామచంద్రాపురం మండలం, సి రామాపురంలోని ద్రౌపది సమేత ధర్మరాజు స్వామి వార్షిక మహా భారత ఉత్సవాలకు గురువారం వైభవంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఈ మహా భారతం ఉత్సవాలు ఈనెల 10 వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలియజేశారు. 27 వ తేదీ ఉదయం దుర్యోధన వద రాత్రి అగ్నిగుండ ప్రవేశంతో మహాభారత ఉత్సవాలు ముగుస్తాయన్నారు. 28 వ తేదీన జరిగే పుష్ప యాగంను నిర్వహించనున్నట్లు వివరించారు. ధ్వజారోహణ కార్యక్రమానికి ఎగువ రామాపురానికి చెందిన ఆడి రామకృష్ణారెడ్డి కుమారులు ఆడి రంజిత్ కుమార్ రెడ్డి, ఆడి. విజయ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. అనసూయ భాగవతారిణిచే హరికథ గానం ఉంటుందన్నారు. ఈ నెల 18 వ తేదీ నుంచి ప్రతిరోజు రాత్రి శ్రీ వెంకటేశ్వర నాట్యకళా మండలి వారిచే పౌరాణిక నాటకాలుతో పాటు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



**చౌడేపల్లి - ఆంధ్రనాడు, జూలై 10:** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడు మృతి చెందాడు. మండలంలోని శట్టిపేట, పంచాయతీ మేకల చిన్నయ్యపల్లికి చెందిన అగిస్తప్ప 65 కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో చౌడేపల్లి పట్టణంలో తన అవసరాలను ముగించుకొని, ఇంటికి టూ వీలర్ పై వెళుతుండగా చౌడేపల్లి, తిరుపతి ప్రధాన రహదారిలో ఆమినిగుంట, వద్దగల పందిళ్ళపల్లి మలుపు మలుపులో ఎదురుగా వస్తున్న కారు స్కూటర్ను ఢీకొన్నది. ఈ ప్రమాదంలో అగిస్తప్ప తప్పుకు తలకు బలమైన గాయమైంది. తీవ్ర గాయాల పాలైన అతన్ని మదనపల్లి అటు నుంచి తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న వృద్ధుడి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఇంటికి తీసుకువచ్చేసారు. గురువారం అగిస్తప్ప మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి కుమారుడు రమేష్ స్థానిక పోలీసులకు సమాచారం అందించాడు.

## అన్నదాత సుఖీభవ దరఖాస్తులు

# గడువు లోపు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి కలెక్టరేట్ - ఆంధ్రనాడు, జూలై 10:** అన్నదాత సుఖీభవ పథకం కోసం రైతుల నుండి అందిన ప్రతి ధరఖాస్తులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. గురువారం తిరుపతి కలెక్టరేట్ ఛాంబర్ నుండి ఈ నెలలోపు రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం అందించనున్న అన్నదాత సుఖీభవ పథకంకు సంబందించి జిల్లాలోని ఇంకా దృవీకరణ కావలసిన రైతుల పెండింగ్ లాగిన్ లపై జేసి శుభం బన్సల్, జెడి అగ్రికకాల్చర్ అధికారితో కలసి సంబందిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హత గల ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందించేందుకు ఈ నెల 13లోపు వెబ్ సైటు నందు పెండింగ్ ఉన్న రైతుల వివరాలను పూర్తి చేయాలని సంబందిత అధికారులకు సూచించారు. జిల్లాకు సంబందించి వెబ్ ల్యాండ్ ఆదారంగా ఉన్న 2.5 లక్షల రైతుల ఖాతాలకు సంబందించి 1.51 రైతుల ఖాతాలను అనుమతి, ఈకెవైసి చేయడం జరిగిందని తెలిపారు. వివిద రకాల కారణాలతో ఆధార్ తో సరిపోలని వాటిని తాహశీల్దార్ లాగిన్‌కు పంపడం జరిగిందని తెలిపారు. ఓజిలి మండలం 4000, పెళ్లకూరు 3966, తొట్టంబేడు 3061, డక్కిలి 3253, సూళ్లూరుపేట 2975, వాకాడు 2279, వెంకటగిరి 2500 మిగిలిన మండలాల్లో జిల్లాకు సంబందించి 59వేలు మంది పెండింగ్ ఉన్న రికార్డులను పూర్తి చేయాలని సంబందిత అధికారులుకు సూచించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన 10 వేల మంది సిసిఆర్సి కార్డుల లక్ష్యంకు సంబంధించి 4500 మంది సిసిఆర్సి కార్డు కలిగిన రైతుల వివరాలను ఇప్పటి వరకు దృవీకరించడం జరిగిందని, మిగిలనవి పూర్తి చేసేందుకు ఆర్డిఓలు, తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ జిల్లాలోని ఆర్డిఓలు, తహశీల్దార్‌లు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీ రోగులను పెంచాలి

### - ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో ఎమ్మెల్యే ఆదిమూలం



**సత్యవేడు - ఆంధ్రనాడు, జూలై 10:** సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో ఓపిక వచ్చే రోగుల సంఖ్యను పెంచాలని సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యుడు కోనేటి.ఆదిమూలం కోరారు. గురువారం సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్.హరి ప్రసాద్ పర్యవేక్షణలో ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి.ఆదిమూలం మాట్లాడుతూ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను సద్వినియోగం చేసుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యో నారాయణ హరి అన్నట్టు ప్రాణాలను కాపాడడంలో ఒక్క వైద్యులకు మాత్రమే అవకాశం ఉంది అన్నారు. ఆసుపత్రిలో వైద్య పరికరాల కొరత ఉన్నట్టయితే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. కోవిడ్ సమయంలో హీరో, అపోలో వంటి పరిశ్రమ యాజమాన్యాలు ఉదారంగా లక్షల రూపాయలు విలువచేసే వైద్య పరికరాలను ఆస్పత్రికి వితరణ చేసినట్టు ఆయన గుర్తు చేస్తారు. అయితే సత్యవేడు సరిహద్దు ప్రాంతం కావడం, పేదలు అధికంగా ఉన్న కారణంగా వైద్య చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారన్నారు. ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగిని వైద్యులు పరీక్షించి అవసరమైన వైద్య సేవలు అందించి వారికి ఉన్న జబ్బును నయం చేసి పంపగలిగితే ఆస్పత్రి ప్రతిష్ట పెరుగుతుందన్నారు. తరచూ రోగులకు వచ్చే ఒళ్ళు నొప్పులు, జ్వరాలకు నెలకు ఒకసారి మందులు ఇస్తే పూర్తిగా వారికి రిలీఫ్ ఉంటుందన్నారు. ఆస్పత్రి సొసైటీ సభ్యులు కూడా ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, వసతులను పరిశీలించి తనకు సమాచారం ఇవ్వాలన్నారు. తదనంతరం ఆసుపత్రి అభివృద్ధి నిధులు వివరాలను ఎమ్మెల్యే ఆరా తీశారు. కానీ ప్రస్తుతం ఆసుపత్రి అభివృద్ధి నిధులు ఒక పైసా కూడా లేదని వైద్య సిబ్బంది చెప్పడంతో విస్మయం వ్యక్తం చేశారు. నిధులు లేకపోతే ఎమర్జెన్సీ మందులు కొనుగోలు ఎలా అని ఆయన ప్రశ్నించారు. దీనిపై డిసిహెచ్ఎస్తో మొబైల్ ఫోన్లో మాట్లాడారు. దసలవారీగా నిధులు విడుదలవుతుందని జిల్లా అధికారులు చెప్పారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులు హేమభూషణం, గణేష్ కుమార్, వైద్యులు విద్యాసాగర్, గైనకాలజిస్ట్ రిహాన్ నాజ, చిన్నపిల్లల వైద్యులు చంద్రన్, టిడిపి నాయకులు సుబ్రమణ్యం రాజు, అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు రమణ, జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వం అవినీతిమయం

### - కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్



**తిరుపతి ప్రెస్ క్లబ్ - ఆంధ్రనాడు, జులై 10:** బిజెపి, ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో లక్ష కోట్లు రూపాయలు అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆరోపించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ ఎన్పిఏ అసెట్స్ అవినీతి బిజెపి, ప్రధాని సాధించిన గొప్ప విజయాల్లో అతి గొప్ప విజయం. బ్యాంకింగ్ మినిస్ట్రీ దాదాపు 14.50 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసింది. గుజరాతీలకే రుణమాఫీ చేశారు. ఎన్పిఏ మాఫీలో 10% డబ్బు తీసుకున్నారు. ఒక లక్ష కోట్లు అవినీతి దాటింది. ఇందులో సూత్రధారులు ఎవరో, పాత్రధారులు ఎవరో తేల్చాలి. ఒక రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలంటే బ్యాంకులు ఒప్పుకోదు. ఒక నిరుద్యోగికి రుణం ఇవ్వాలంటే, రకరకాల నిబంధనలు చెప్తాయి బ్యాంకులు. 14.50 లక్షల కోట్ల రూపాయలు ఎన్పిఏలు మాఫీ చేసి, కోటీశ్వరులకు అండగా నిలిచింది బిజెపి ప్రభుత్వం. జగన్ బంగారుపాళ్యానికి వచ్చాడు. వెళ్ళాడు. హెలిపాడ్ పర్మిషన్ ఇవ్వాలని నేను కూడా చెప్పాను. జగనొచ్చి మామిడి రైతులకు తలా లక్షలు ఇచ్చి పోతాడని అనుకున్నాను. ఉత్త మాటలు చెప్పి, జనాలను మభ్యపెట్టి జగన్ వెళ్లిపోయాడు. రోడ్లలో ఉన్న వాళ్లను తీసుకొచ్చి షో చేశారు.

**ఫోటోగ్రాఫర్ పై దాడి :** మీడియాలో పనిచేసే జర్నలిస్టులను గౌరవించాలి. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శివకుమార్ చొక్కా చించడం, అతనిపై దాడి చేయడం, దౌర్జన్యం చేయడం అమానుషం. కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రత్యేకంగా ఆంధ్రజ్యోతిపై గురిపెట్టి, ఆ సంస్థలో పనిచేసే ఫోటోగ్రాఫర్ శివకుమార్‌ను కొట్టినట్లు కనిపిస్తోంది. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేయాలి. చిత్తూరు జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, తేజోవతి, ముని శోభ, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# తిరుచానూరులో పేరెంట్స్, టీచర్స్ సమావేశం

### - విద్యార్థులు ఆవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా జాయింట్ కలెక్టర్



**తిరుపతి కలెక్టరేట్ - ఆంధ్రనాడు, జూలై 10:** విద్యార్థులు పేరెంట్స్, టీచర్ మీటింగ్ లో పాల్గొనడం శుభదాయకమని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. గురువారం తిరుచానూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్ సమావేశంలో పాఠశాల హెచ్ఎం మురళి, ఉపాధ్యాయులతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశంలో పాల్గొనడం శుభదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని మాట్లాడడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. తల్లికి వందనం ద్వారా డబ్బు జమ అయిన వారు డబ్బును పొదుపు చేసుకుని వారి విద్యా అవసరాలకు వినియోగించుకోవాలని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ పథకం ద్వారా పిల్లలకి అందిస్తున్న యూనిఫామ్, టెక్స్ట్ బుక్స్, నోటు పుస్తకాలను వంటి అవకాశాలను విద్యార్థులు చక్కగా సద్వినియోగపరచుకొని అభివృద్ధిలోకి రావాలన్నారు. జిల్లాలోని పాఠశాలలకు ఏదైనా కనీస వసతులు అవసరమైతే వాటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. విద్యలో ప్రతిభ కనబరిచి అత్యుత్తమ మార్కుల సాధించిన విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టులను అందజేస్తూ బాగా చదివి అబివృద్ధిలోకి రావాలని అన్నారు. విద్యార్థులు విద్యాబుద్ధులతో పాటు సత్ప్రవర్తనను కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో దేశాభివృద్ధి ముడిపడి ఉంది

**- మాజీ ఎంపీపీ డి.బిందుమాధవి**

**- సఫలీకృతంగా సాగిన 2.0 మెగా తల్లిదండ్రులు, టీచర్స్ సమావేశం**




**రామచంద్రాపురం – ఆంధ్రనాడు, జూలై 10:** దేశ అభివృద్ధి విద్యతో ముడిపడి ఉందని మాజీ ఎంపీపీ బిందు మాధవి అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో ప్రైవేటు పాఠశాలల్లోనూ 2.0 మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశాలను గురువారం సఫలీకృతంగా పండగ వాతావరణంలో నిర్వహించారు. అనుపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన మెగా పిటిఎమ్ సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యే వినియానికి, విజ్ఞానాభివృద్ధికి మూలమన్నారు. నేటి సాంకేతిక సమాజంలో విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన సాంకేతిక విద్యను అభ్యసించటం వలన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చు అన్నారు. ప్రభుత్వం నేడు పాఠశాలలను అన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నదని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల అందించే నాణ్యమైన విద్యను పొందేలా చూడాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్థానికులందరూ కలసికట్టుగా తోడ్పాటున అందించాలని కోరారు. రాష్ట్రం లో ఎన్నడూ లేని విధంగా ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టి ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నూతన విద్య సంస్కరణలు తీసుకొచ్చారని చెప్పారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఎన్ మునిరత్నం నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో యూనిఫామ్, పుస్తకాలు, బూట్లు కలిగిన కిట్లను ప్రభుత్వం అందజేస్తున్నదని తెలియజేశారు. రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటే అందరికీ తల్లికి వందనం పథకం కింద 13000 రూపాయల చొప్పున తల్లుల ఖాతాకు జమ చేసిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొని అందర్నీ ఆకర్షించారు. గురు పౌర్ణమి పురస్కరించుకొని పాఠశాలలోని ఉపాధ్యాయులను పూర్వపు విద్యార్థులు దుశ్యాలువులతో, పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అక్షింతలు వేసి ఆశీర్వాదాలు అందజేశారు. ఇదే క్రమంలో మండల కేంద్రంలోని కమ్మ కండ్రిగ చేకూరు నాగమ నాయుడు ఎర్రక్కల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సునీత ఆధ్వర్యంలో పిటిఎం 2.0 కార్యక్రమం ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ కో ఇన్చార్జ్ విజయ్ కుమార్‌రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు రమణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు జె.ప్రకాష్‌యాదవ్, టీఎన్టీయూసీ అధ్యక్షుడు సోమురాయిల్, బూత్ కమిటీ అధ్యక్షుడు ఆకా దేవరాజులు, యారం జవహర్ రాయల్, పి.వెంకటేష్ నాయుడు, పి.చిట్టిబాబు. బి.సురేష్, ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్, ఎం.హరికుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం అర్హుల గుర్తింపు

**- అగ్రికల్చర్ అధికారి గీతాకుమారీ**
**- 142 మందికి ఈకేవైసీ పెండింగ్ 13 వ తేదీ లోపు సరిదిద్దుకోండి**
**- 18 వ తేదీ అర్హుల ఖాతాల్లోకి రూ.7 వేలు జమా**




**బైరెడ్డిపల్లి – ఆంధ్రనాడు, జూలై 10:** గత కొన్ని రోజులుగా అన్నదాత సుఖీభవ అనే పథకం రైతన్నలను కలవర పెడుతున్నది. రైతన్న ఖాతాల్లోకి ఎప్పుడు నగదు జమ అవుతుందా అని రోజులు లెక్కపెడుతున్న తరుణంలో రైతన్నలకు ఒక్కసారిగా ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కానీ అన్నదాత సుఖీభవ మాకు అందుతుందా లేదా అన్న సందేహాలు ఉన్న ప్రతి రైతన్న సందేహాల నివృత్తి కోసమే ఆంధ్రనాడు దిన పత్రిక ద్వారా చక్కటి సందేహాన్ని మండల ఏఓ గీతాకుమారీ వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం వస్తుందా లేదా ఒక వేళా రాకుంటే ఏమి చెయ్యాలి, మార్పుల కోసం ఎన్ని రోజులు గడువు ఉన్నది. మీ ఖాతాల్లోకి ఎప్పుడు జమా అవుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఎంత ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఇస్తున్నది అన్న విషియాలపై గీతాకుమారీ చక్కగా వివరించారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల కు అమౌంట్ జమ చేయడం జరుగుతున్నది. జులై 18 వ తేదీ పిఎం కిసాన్, అన్నదాత రెండు కలిపి (కేంద్రం,రాష్టం) రూ.70000 అర్హుల ఖాతాల్లోకి టీ బీటీ పద్దతిలో జమ చేయడం జరుగునని ఏవో గీతాకుమారీ తెలిపారు.పి ఎం కిసాన్ కింద రూ.2 వేలు ఇది కేంద్ర ప్రభుత్వ నిధులు నుండి నేరుగా రైతన్న ఖాతాలోకి జమ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి రూ.5000 వేలు నేరుగా రైతన్న ఖాతాలోకి జమ అవ్వడం జరుగు.అర్హుల జాబితా సంబంధిత సచివాలయాల్లో ప్రదర్శించడం జరిగింది. జాబితాలో మీ వివరాలు లేకుంటె 13 వరకు గ్రీవేన్స్ ఉన్నది. ఆ గ్రీవెన్స్ లో సరి చేసుకొంటే జులై 18 న మీఖాతాల్లో జమ అవ్వడం జరుగును. మీకు సందేహం ఉన్నచో మన మిత్ర గవర్నెన్స్ ద్వారా మీ స్టేటస్‌ను 9552300009 చెక్ చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా కొంత మంది ఈకేవైసీ పెండింగ్ చూపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడైనా సరే ఆధార్ ఉంటే చాలు, మీరు ఏక్కడ స్థిర పడి ఉన్న పర్వాలేదు. వృత్తి నిమిత్తం ఎక్కడ ఉన్న పర్వాలేదు. కానీ ఆధార్ ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే తక్షణమే వచ్చి ఈ కే వై సీ చేసుకొంటే చాలు మీకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.7 వేలు జమ కావడం జరుగును. ఫ్యామిలీ మెంబెర్ ఎంప్లాయ్ ఉన్నా లేదా డెత్ ఉన్నా ఇన్ ఎలిజిబుల్ కింద చూపిస్తున్నది. ఒకవేళా మీ ఫ్యామిలీలో ఎంప్లాయ్ ఉంటే రేషన్‌లో డిలీట్ చేసుకొంటే చాలు మీరు అర్హులే, ఇన్ కమ్ ట్యాక్స్ ఉంటే ఆడిటర్ వద్ద సరి చూసుకోండి, డెత్ ఉంటే మీ సెక్రెటరీ వద్ద లైవ్ సర్టిఫికెట్ పొందండి అర్హులుగా పరిగణిస్తారు. మూడు రోజులు మాత్రమే సమయం ఉన్నది. మీ కోసమే త్వర పడండి.

**స్టేటస్ చెక్ లింక్:** హెచ్ టి టి పి ఎస్ : అన్నదాత సుఖీభవ. ఏపీ. గవర్నమెంట్. ఇన్ నో యువర్ స్టేటస్, చెక్ ఎలా చేయాలి: లింక్ ఓపెన్ చేయండి, ఆధార్ నెంబర్ క్యాప్చర్ ఎంటర్ చేయండి, పేరు ఉంటే వివరాలు కనిపిస్తాయి. లేకపోతే డీటెయిల్స్ నాట్ ఫౌండ్ స్టేటస్ అప్పుడు వెంటనే అర్జీ పెట్టాలి అర్జీకి అవసరమైనవి: ఆధార్ బ్యాంక్ వివరాలు, భూమి పత్రాలు. అర్హులు ఎవరు భూమి ఉన్న రైతులు, పీఎం కిసాన్ రాష్ట్ర డేటాలో పేరు ఉండాలి. ఆధార్‌తో లింక్ అయిన ఖాతా ఉండాలన్నారు.

# జపాన్‌లోని టోక్యో మ్యానుఫ్యాక్చరింగ్ ఎక్స్ పో లో మెరిసిన శ్రీసిటీ



**శ్రీ సిటీ – ఆంధ్రనాడు, జూలై 10:** దేశంలోని ప్రముఖ పారిశ్రామిక నగరం శ్రీసిటీ, జపాన్‌లోని టోక్యోలో జరిగిన "మ్యానుఫ్యాక్చరింగ్ వరల్డ్ – 2025" లో పాల్గొని, ప్రపంచ స్థాయిలో ప్రధాన వ్యాపార గమ్యస్థానంగా తన ప్రాధాన్యతను చాటుకుంది. జూలై 9 నుండి 11 వరకు జపాన్‌లోని మకుహారి మెస్సేలో జరిగే ఈ కార్యక్రమం ఆసియాలోనే అతిపెద్ద తయారీ వాణిజ్య ప్రదర్శన కాగా, 75,000 కంటే ఎక్కువ మంది పరిశ్రమ నిపుణులు ఇందులో పాల్గొంటారని అంచనా. జపాన్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్ (37వ ఎడిషన్) లో ఐటీ సొల్యూషన్స్, మెకానికల్ కాంపోనెంట్స్, మెడికల్ డివైసెస్, సంకలిత తయారీ, సైబర్ సెక్యూరిటీ, స్మార్ట్ మెయింటెనెన్స్ తదితర విభాగాల పది ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. తయారీ రంగానికి ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా శ్రీసిటీ ఖ్యాతిని బలోపేతం చేస్తూ వివరణాత్మకంగా తయారు చేసిన మార్కెటింగ్ వీడియోలను శ్రీసిటీ మార్కెటింగ్ బృందం ఇందులో ప్రదర్శించింది. దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా, పలు ప్రత్యేకతలను హైలైట్ చేస్తూ ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన శ్రీసిటీ స్టాల్ అందరి దృష్టిని ఆకర్షించింది. శ్రీసిటీ వ్యూహాత్మక స్థానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం, పరిశ్రమలు స్థాపించడం వల్ల కలిగే వివిధ ప్రయోజనాలను శ్రీసిటీ మార్కెటింగ్ అధికారులు గోపి కృష్ణ, కె.బాలాజీ, జపాన్ మాజీ రాయబారి, శ్రీసిటీ సలహాదారు మసనోరి నకానో సందర్శకులకు వివరించారు. శ్రీ సిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.రవీంద్ర సన్నారెడ్డి దీనిపై స్పందిస్తూ, ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు, ముఖ్యంగా తమ జపనీస్ భాగస్వాములకు శ్రీసిటీ ప్రత్యేక బలాలు, పెట్టుబడి అవకాశాలను ప్రదర్శించడానికి ఈ ఈవెంట్ అత్యంత విలువైన వేదికగా ఆయన అభివర్ణించారు. ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వ తయారీ గమ్యస్థానాన్ని నిర్మించాలనే తమ నిబద్ధతను ఇది బలోపేతం చేస్తుందన్నారు. శ్రీ సిటీ ఈ ఎక్స్‌పోలో పాల్గొనడం ద్వారా ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి, అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడానికి, భారతదేశ తయారీ రంగ అభివృద్ధికి దోహదపడడంలో తమ నిరంతర కృషిని స్పష్టం చేస్తుంది.

## పేదరికం లేని సమాజాన్ని నిర్మిద్దాం

**- చల్లా రామచంద్రారెడ్డి**



**చౌడేపల్లి – ఆంధ్రనాడు, జూలై 10:** కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్యం తలచే పేదరిక నిర్మూలన సమాజాన్ని నిర్మిద్దామని, పుంగనూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్ర రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పుంగనూరు నియోజకవర్గస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ. స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా పి4 కార్యక్రమాన్ని నియోజకవర్గంలో విజయవంతం చేయాలన్నారు. పేద కుటుంబాలను దత్తత తీసుకున్న ధనవంతులు వారిని అన్ని రంగాల్లో ముందుకు తేవాలని విజ్ఞప్తి చేశారు. ఎర్ర గంగనపల్లి లక్ష్మణ్ రాజు (ప్రతి రాజు) రాజులూరు సుదర్శన రాజు, అదేవిధంగా కొత్తపల్లి డాక్టర్ సురేంద్రబాబు, తెలుగుదేశం పార్టీ యువ నేత మాదిరాజు ప్రదీప్ రాజులు, మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలను అభివృద్ధిలో తెచ్చే విధంగా ముందుకు వచ్చారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా మార్గదర్శకులు ముందుకు వచ్చి సమాజ జనోదరణకు నడుంబించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ కలిగిన వ్యక్తిగా ప్రపంచ దేశాలు ఆయనను కీర్తిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రవి, ఎంపీడీవో లీల మాధవి, పుంగనూరు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, తహసిల్దార్ పార్వతి, పుంగనూరు నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన ఎంపీడీవోలు, తహసిల్దార్లు, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో మామిడి రైతులకు శిక్షణ




**రేణిగుంట – ఆంధ్రనాడు, జూలై 10:** రేణిగుంట సమీ పంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో మామిడి రైతులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, కరకంబాడి వారి అధ్వర్యంలో షెడ్యూల కులాల ఉప ప్రణాళిక క్రింద మామిడిలో మేలైన సాగు యాజమాన్యం పై రైతు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు శ్రీనివాసులు మాట్లాడుతూ నూతన మరియు స్వదేశీ,విదేశీ మార్కెట్ అనుకూలమైన వంగడాల సాగును అవలంబించి నట్లయితే అధిక రాబడినిని పొందవచ్చునని తెలియజేశారు. తర్వాత, ఉద్యాన శాస్త్రవేత్త పిఎస్ సుధాకర్ మాట్లాడుతూ ఐఐహెచ్ఆర్ బెంగుళూరు వారు రూపొందించిన అర్క మల్లిక, అర్క ఉదయ్ మరియు రసపురి వంటి రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. అనంతరం మామిడి అంటు మొక్కలను ప్రదర్శన క్షేత్రాల కోసం షెడ్యూల కులాల ఉప ప్రణాళిక క్రింద రైతులకు ఉచితంగా పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త సుధాకర్, కార్వేటి నగరం, నారాయణవనం, కెవిబిపురం, చిన్నగొట్టిగల్లు మండలం చెందిన రైతులు పాల్గొన్నారు.

## అమరా విద్యాలయంలో ఆత్మీయ సమావేశం




**రేణిగుంట – ఆంధ్రనాడు, జూలై 10:** రేణిగుంట మండలం కరకంబాడి సమీపంలోని అమర విద్యాలయంలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులందరూ భాగస్వాములై వారి పిల్లల పురోగతి గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు గ్లోరీ దేవప్రియ మాట్లాడుతూ తల్లిదండ్రులే పిల్లలకు మొదటి గురువని, తల్లిదండ్రులు పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ పోటీలు నిర్వహించారు. తల్లిదండ్రులందరూ ఎంతో ఉత్సాహంతో ఈ పోటీలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పండుగ రోజున అభిమాన హీరోకి గంగమ్మ ప్రసాదాలు



**చౌడేపల్లి – ఆంధ్రనాడు, జూలై 10:** గురు పౌర్ణమి పురస్కరించుకుని, తన అభిమాన హీరోకి బోయకొండ గంగమ్మ ప్రసాదాలు అందించారు. చౌడేపల్లి మండలం పంచాయతీ కేంద్రం పరికి దొనకు చెందిన తాతయ్య తన అభిమాన హీరో మంచు మోహన్ బాబుకు శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ప్రసాదాలను అందించాడు. తిరుపతి సమీపంలో గల ఎంబీయూ యూనివర్సిటీ నందు నిర్మించిన షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలకు తాతయ్యకు ఆహ్వానం అందింది. దీంతో తన అభిమాన హీరో అయిన మోహన్ బాబుకు అమ్మవారి ప్రసాదాలు అందించడంతో ఆయన మహా ప్రసాదంగా స్వీకరించాడు. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి

**- టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు**



**ఏర్పేడు - ఆంధ్రనాడు, జూలై 10:** ఏర్పేడు మండలం ఇసుక తాగేలి గ్రామములో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమములో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచిన ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, పేరం ధనంజయులు నాయుడు, మోహన్ నాయుడు, చంద్రారెడ్డి, రవినాయుడు, బాబునాయుడు, రాచేతి సుబ్రహ్మణ్యం, ప్రసాద్ నాయుడ,మహేష్ రెడ్డి, బాలాజీ రెడ్డి, హంస, గోపాలరెడ్డి, కృష్ణవేణి, రేవతి, గౌరీ (ఎంపీటీసీ) మునిరెడ్డి, సూరినాయుడు, మధు (యూనిట్ ) మునికృష్ణయ్య, మునిరామిరెడ్డి, వెంకటేశ్వర్లు, గురువారెడ్డి, వెంకటయ్య, రావణయ్య, నాదమునిరెడ్డి, గొల్లసుబ్బు యాదవ్, రవి, మణి, దయాకర్, మునెయ్య (డాక్టర్) మనోహర్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఇసుక తాగేలి, నాయకులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో తల్లిదండ్రుల సమావేశం



**రేణిగుంట - ఆంధ్రనాడు, జూలై 10:** మన ప్రభుత్వ బడిని మనం కాపాడం కుందాం నినాదంతో గురువారం రేణిగుంట ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. విద్యా వికాస వేదిక ఓ.వెంకట రమణ, జన విజ్ఞాన వేదిక కుప్పు స్వామి, ఇమామ్, కిషోర్, ఎంపిటిసి రాజేశ్వరీ, దీపా, రాజశేఖర్, జబ్బార్, డాక్టర్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు. ఆటపాటల తరువాత ప్రభుత్వ విద్యను కాపాడుకుంటూ అవసరం అని, మెర్జింగ్ వల్ల ఒక్క విద్యార్థ కూడా నిలిచి పోవడమో, ప్రైవేటు స్కూల్లో చేరడమో జరగకూడదు, పునరాలోచన చేసి మెర్జింగ్ ఆపాలని తెలిపారు. పిల్లల్లో విద్యా నైపుణ్యాలు పెంచడానికి టీచర్లకు విద్యేతర పనులు, యాపులు రద్దు చేయాలని కోరారు. చదవడం రాని పిల్లలపై టీచర్లు, పెరెంట్స్, అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చచేసి ప్రత్యేక కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ విద్య సమానత్వాన్ని, మానవీయతను, రాజ్యాంగ విలువలను అలవరు స్తాయని, అప్పుడే సుందర భారత్ నిర్మితమౌ తుందన్నారు. ప్రగతికి, దేశ అభివృద్ధికి విద్య ప్రభుత్వ నిర్వహణలో వుండడమే మంచిదని ప్రపంచ దేశాల అనుభవం రుజువు చేసిందన్నారు. కనుక ప్రభుత్వ విద్యపై దృష్టి పెట్టాలని కోరారు.

## తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ వోలకు ఒక్కరోజు శిక్షణ



**కార్వేటి నగరం - ఆంధ్రనాడు, జూలై 10:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాతీయస్థాయి బిఎల్ఓ శిక్షణ కార్యక్రమాన్ని కార్వేటి నగరం తాహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎలక్షన్ డిప్యూటీ కలెక్టర్ ఈఆర్వో వెంకట శివ విచ్చేసి బిఎల్ఓ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం బిఎల్ఓ లకు పరీక్ష నిర్వహించి మొదటి, రెండు, మూడు స్థానాలకు ఎన్నికైన వారికి ప్రశంస పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తాహసిల్దార్ నాగరాజు, ఎలక్షన్ డిప్యూటీ తాహసిల్దార్ మోహన్ రాజు, ఎలక్షన్ ఆపరేటర్ జయచంద్ర బిఎల్ఓలు పాల్గొన్నారు.

## మెప్పమానపట్టెడ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం




**రేణిగుంట - ఆంధ్రనాడు, జూలై 10:** పిల్లల విద్య తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతోందని విప్పమాని పట్టడ గ్రామ సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ వేమాపురం సంజీవరెడ్డి కాలనీ మండల ప్రజాపరిషత్ పాఠశాల నందు మేగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగినది. సమావేశమునకు ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వి.లక్ష్మీపతి రెడ్డి పాల్గొనడం జరిగినది., విద్యార్థి తల్లిదండ్రుల యొక్క చైర్మన్ వి విమలా ప్రాతినిధ్యం వహించారు. సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఏమాత్రం ప్రైవేట్ పాఠశాలలకు తీసి పోవడం లేదని, ప్రభుత్వ పాఠశాలలో కూడా మెరుగైన విద్యను బోధిస్తున్నారని ప్రతి తరగతికి అధ్యాపకులు ఉన్నారని అదేవిధంగా మన గ్రామపంచాయతీ నందు గల మండల ప్రజా పరిషత్ పాఠశాల నందు ఐదు తరగతులకు నలుగురు విద్య బోధకులు ఉన్నారని ప్రతి తరగతికి విద్యను బోధించుటకు ఉపాధ్యాయులు అందుబాటులో కలరని అదేవిధంగా పాఠశాలలో అధినాతన మైనటువంటి మెరుగులు హంగులు మా పాఠశాలకు కలదని మా పాఠశాలలో ఎటువంటి అసౌకర్యము లేదని పిల్లలు చదువు సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా ఇంవేటర్ను, పిల్లలు ఆడుకోవడానికి ఆట స్థలాన్ని ఏదైనా చిన్న చిన్న వట ప్రోగ్రామ్నిర్వహించుకొనుటకు స్కూల్లో స్టేజీని అదేవిధంగా ప్రకృతి ఆహ్లాదకరమునకు చెట్లను గతంలోనే ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివించి విద్యార్థుల యొక్క సంఖ్యను పెంపొందించే భవిష్యత్తులో మన పాఠశాలలో హైస్కూల్ వరకు తీసుకెళ్లేందుకు మాతో పాటుగా విద్యార్థి తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్, స్కూల్ మెంబర్ కమిటీ మెంబర్లు విద్యార్థి యొక్క తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామం గ్రామస్తులు పాల్గొన్నారు.

# విలువైన విద్యాబోధన అందించాలి



**సత్యవేడు - ఆంధ్రనాడు, జూలై 10:** విద్యార్థులలో మానవీయ విలువల పెంపుదలకు సంబంధిత బోధన సిబ్బంది కృషి చేయాల్సిన అవసరం ఉందని మండల విద్యాశాఖ అధికారి ఉష అన్నారు. గురువారం సత్యవేడు మండలం కాలమనాయుడుపేట గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు అధ్యక్షతన, పాఠశాల చైర్మన్ దాము ఆధ్వర్యంలో కోలాహలంగా నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఉష, గ్రామ సర్పంచ్ జయ పాల్గొన్నారు. విద్యాశాఖ అధికారి ఉష మాట్లాడుతూ ప్రధానంగా పిల్లల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకోవడం వల్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మధ్య సత్సంబంధాలు ఏర్పడుతుందనీ, దీంతోపాటు విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాల వసతులు గురించి తల్లిదండ్రులు తెలుసుకోవచ్చును అన్నారు. వీలైతే పాఠశాల యాజమాన్యానికి వారి విలువైన సూచనలు కూడా ఇచ్చే అవకాశం ఉంటుందని, ఇదేగాక తమ పిల్లలు చదువులో ఏ మేరకు ముందుకు వెళ్తున్నారు, అన్నది ఉపాధ్యాయులను అడిగి తెలుసుకునే వీలుంటుంది అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారన్నది తెలుసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అంతకు మునుపు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందంతో కలిసి జ్యోతిని వెలిగించి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం తల్లికి వందన పథకంలో భాగంగా విద్యార్థులు వారి వారి తల్లిదండ్రుల పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అంతమునుపు ఉదయం 9:00 గంటలకు పిల్లల తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. 10 గంటలకు తరగతుల వారీగా విద్యార్థి విద్యా ప్రగతిని విద్యార్థి తల్లిదండ్రులకు వివరించారు. ఆత్మీయ సమావేశం అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు మధ్యాహ్నం భోజనం విద్యార్థులతో సహా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి తిన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ద్రాక్షాయని, ఉష, రజిని, పాఠశాల వైస్ చైర్మన్ స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పాలన దిశగా కూటమి ప్రభుత్వం



**రామచంద్రాపురం - ఆంధ్రనాడు, జూలై 10:** అభివృద్ధి సంక్షేమ పాలన దిశగా వడివడిగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని టిడిపి యూనిట్ కో ఇన్చార్జ్ బండి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం మండలంలోని అనుపల్లె గ్రామంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వ సూపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు వైసిపి సాగించిన విధ్వంసాన్ని అధిగమిస్తూ ప్రజాహితం కోసం కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నదని వివరించారు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రాధాన్యత కమంలో సమర్థవంతంగా అమలు చేస్తున్నదని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు పులి వర్తి నాని ఆధ్వర్యంలో గ్రామాలలో సీసీ రోడ్లు, మురికినీటి కాలువలు, గోకులం షెడ్లు, రైతులకు రాయితీతో యాంత్రిక వ్యవసాయ పనిముట్లు, వేరుశనగ విత్తనాలు, ఎరువులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఇది మంచి ప్రభుత్వంమని, ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని టిడిపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, ఎన్ మునిరత్నం నాయుడు, జవ్వాది ప్రకాష్ యాదవ్, రమణారెడ్డి, అకా దేవరాజులు, పంతల వెంకటేష్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, పి.చిట్టిబాబు, యారం జవహర్ రాయల్, పి.జగదీష్, బత్తల సురేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# పీటీఎం విజయవంతం



**చౌడేపల్లి - ఆంధ్రనాడు, జూలై 10:** చౌడేపల్లి మండలంలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాలు వైభవంగా జరిగాయి. శెట్టిపేట, పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేకల చిన్నేపల్లిలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల టిడిపి నాయకురాలు విజయలక్ష్మి, ప్రదీప్ రాజు, హాజరై ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర సామాగ్రి మొదలైన వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేయస్తూ, తల్లిదండ్రులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలైన వారికి బహుమతులను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ. తల్లిదండ్రులు పాఠశాలను తరచూ సంప్రదిస్తూ విద్యార్థుల నమోదు, హాజరు, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరడం జరిగినది. ఎస్ టి యు చౌడేపల్లి అధ్యక్షులు లింగమూర్తి మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, పురుషులకు తాడు లాగుట ఆటలను నిర్వహించి, అందరూ కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న సహపంక్తి భోజనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల దాత, టిడిపి నాయకులు నారాయణ రాజు, పరిశీలకులు మణి, పాఠశాల ఉపాధ్యాయులు లింగమూర్తి, గోవిందు, మోహన్, రామకృష్ణ, విజయశ్రీ, మనోహర రాణి, చంద్రశేఖర్, నాగముణి, కృష్ణ, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**- జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు**



**పెద్దపంజాణి - ఆంధ్రనాడు, జూలై 10:** ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతోందని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పిల్లలకు ఆత్మీయ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పినపల్లె పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యార్థుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యతో పాటు పౌష్టికాహారం అందుతోందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభివృద్ధి కోసం శ్రద్ధ వహించి పాఠశాల సమయానంతరం ఇళ్ల వద్ద కొంత సమయం పిల్లలు చదివేలా చూడాలన్నారు. తరచూ పాఠశాలలను సందర్శించి తమ పిల్లల ప్రగతి నివేదికలను అడిగి తెలుసుకుని పిల్లలు ఏ సబ్జెక్టులో వెనుకబడ్డారో అలాంటి విషయాలను గుర్తించి ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువచ్చి పిల్లలు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులుకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ANDHRANADU
TELUGU DAILY

శుక్రవారం
11.07.2025

తిరుపతి – చిత్తూరు
అన్నమయ్య– అనంతపురం
ఆంధ్రనాడు

# వీఆర్‌వోపై తహశీల్దార్‌కు ఫిర్యాదు

- వృత్తి మరిచి తొత్తుగా మారడం ఏమిటి
- దౌర్జన్యంగా మాట్లాడే హక్కు ఎవరు ఇచ్చారు.?
- రైతన్న పొలంలో రాతి బండలు నాటడం ఏమిటి.?



**బైరెడ్డిపల్లి – ఆంధ్రనాడు, జూలై 10:** రోజు రోజుకు కొంత మంది అధికారుల తీరు తారా స్థాయికి చేరుకొంటున్నది. న్యాయం చేయాల్సినా అధికారులే కాలకేళ్లుగా మారుతున్నారు. వృత్తి మరిచి తొత్తులుగా మారుతున్నారు. మీ వృత్తి ప్రజలకి సేవలు చేయడానికా లేదా మీ స్వలాభం కోసమా..? అని ప్రజలు విసుగెత్తి పోతున్నారు. ఎక్కడో తెలుసా ఎక్కడంటే పెద్ద చెల్లారగుంట పంచాయితీకి విఆర్ఓగా సత్యనాథ్ రామూర్తి బాధ్యతలు తీసుకొన్నారు.. అక్కడ పంచాయితీ వాసులు సంతోషం పడ్డారు.ఇక సమస్యలు తీరుతాయని ఆనందం పడ్డారు. కొద్దీ రోజులు గడిచింది. అతని భాగవతం బయటపడింది.ఎవరో స్వలాభం కోసం,ఎవరో మెప్పు కోసం ఒక కుటుంబాన్ని నిద్రలేకుండా చేస్తున్నాడు. న్యాయం కోసం కొన్ని ఏళ్ళుగా ఆ కుటుంభం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నది. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు తిరగని రోజు అంటూ లేదు, న్యాయం చేయండి అంటూ మొరపెట్టుకోని రోజు అంటూ లేదు... న్యాయం.. న్యాయం అంటూ ఎన్నో గ్రీవెన్స్ లు కూడా తిరిగేశారు. పాపం అక్కడ కూడ న్యాయం కరువైంది. తాతిరెడ్లపల్లి గ్రామానికి చెందిన రైతన్న రమేష్ ఇతను పశువుల మీద ఆధారపడి జీవిస్తున్నాడు. ఈ గ్రామంలో ఇతనికే రూల్స్ సపరేట్,ఇతనంటే గిట్టని వారు పగ పట్టి మరీ పీడిస్తున్నారు. ఇతని పట్టా భూమిలో అతని అనుమతి లేకుండా సీసీ రోడ్డు వేసేశారు. గ్రామస్థులు కోసం అతని పట్టా భూమినే వదులుకున్నారు. అతను కొన్ని ఏళ్లుగా వెళ్లే దారిలో గోడ కట్టేశారు. ఆ గ్రామంలో దేవుణ్ణి దర్శనం చేసుకోవాలి అంటే ఆక్షలు పెట్టారు. గడిచిన ఏళ్లలో ఊరి బహిష్కరణ చేశారు. హనుమంతరాయ స్వామి దర్శనం చేసుకోవాలి అంటే ఇనుప గేటు పెట్టారు. ఆ స్వామికి చెందిన భూమిని పట్టా చేసుకొన్నారు. కోట్ల విలువ చేసే దేవుడి భూమికి రక్షణ కరువై పేదోడికి ఉరి తాడుగా మారాడు వి ఆర్ ఓ గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నది. ఒక వేళా ప్రజలకు సౌకర్యం ఉంటే ఆ భూమిని తీసుకోవాలి. న్యాయం చెయ్యాలి అంటే ప్రభుత్వ భూమిని ఎంక్రోజ్ చేసుకోవాలి. ఒకరి మెప్పు కోసం దౌర్జన్యంగా వి ఆర్ ఓ, విఆర్ఏ రాతి బండలు నాటడం ఎంత వరకు సమంజసం. ప్రశ్నిస్తే మహిళా అనే గౌరవం లేకుండా మాట్లాడటం ఇతని వృత్తికి తగునా..? ప్రభుత్వ భూమిని కాపాడాలి అంటే ఇరువైపులా న్యాయం చెయ్యాలి. ఒక్కసారి జిల్లా యంత్రాంగం ఆ గ్రామానికి పర్యటన చేయండి నిజ నిజాలు తెలుస్తాయి. దౌర్జన్యంగా అధికారులు దగ్గర ఉండి నాటడం ఏమిటి చాలా దౌర్భాగ్యంని రమేష్ వాపోయారు. మహిళలు అంటే గౌరవం లేని వ్యక్తి, మెప్పు కోసం పని చేసే వ్యక్తిని వీధుల నుండి సెస్పెండ్ చేయాలని కోరారు.

# గురువుల ఆశీస్సులే గుప్త నిధులు



**రామచంద్రాపురం – ఆంధ్రనాడు, జూలై 10:** గురువులు అందించే ఆశీస్సులు గుప్త నిధుల కంటే మిన్న అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువారం రామచంద్రాపురం మండలంలోని కుప్పం బాదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 2.0 మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశానికి ఎమ్మెల్యే నాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకి స్థానిక కూటమి పార్టీల నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గురువులను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గురువు స్థానం ఎంత ఉత్తమమైనదని, గురుముఖ విద్య సంపూర్ణ విజ్ఞానాన్ని అందిస్తుందన్నారు. గురు పౌర్ణమి రోజున 2.0 మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించటం ఎంతో గొప్ప విషయం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండదండలతో, యువ నాయకుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో పలు సంస్కరణలకు నాంది పలికారని చెప్పారు. యావత్ భారతదేశం ఆంధ్ర ప్రదేశ్ వైపు చూసి అంతగా విద్యా శాఖను లోకేష్ నిర్వహిస్తున్నారని తెలిపారు. మన విద్యార్థులు అనుకోని ఉత్తమ ఫలితాలను సాధించి, దేశ విదేశాలలో ఉత్తమంగా రాణించగలరని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి సీనియర్ నాయకులు చేకూర్ జనార్దన్ చౌదరి, కొట్టే నరసింహారెడ్డి, కోర హరి ప్రసాద్, ముద్దు కృష్ణారెడ్డి, మహేష్ నాయుడు రామిరెడ్డి, కొట్టే ధనంజయ రెడ్డి, ధనంజయలు, లెక్కల సురేంద్ర, శేఖర్, తగీరు మధు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆశయం బాగుంది - ఆచరణ ఏమైంది..?

- మూగజీవాల దాహార్తి తీర్చలేని పశువులు నీటి తొట్టెలు
- అసంపూర్తిగా నిలిచిపోయిన పశువుల నీటి తొట్టెలు
- పర్యవేక్షణ లేని అధికారులు



**ఏర్పేడు – ఆంధ్రనాడు, జూలై 10:** మూగజీవాల దాహార్తి తీర్చేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన నీటి తొట్టెలు పర్యవేక్షణ లోపం కారణంగా నిరుపయోగంగా మారిన సంఘటన ఏర్పేడు మండలం ఆమందూరులో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలివి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మూగజీవాలకు వేసవికాలంలో దాహార్తి తీర్చేందుకు ఒక్కొక్క నిర్మాణానికి రూ 33 వేల నుంచి 35వేల వరకు ప్రభుత్వం నిధులు కేటాయించి తొట్టెలు ఏర్పాటు చేశారు మండలానికి నీటి తొట్టెలు 75 మంజూరు కాగా అందులో 30 పూర్తి కావడం మిగిలిన 45 అసంపూర్తిగా ఉన్నట్లు సంబంధించిన ఏపీవో ద్వారా విషయాలు తెలిశాయి. నీటి తొట్టెలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో పర్యవేక్షణ లోపం కారణంగా తగిన నీటిని నిల్వ చేయకపోవడంతో వాటిలో చెత్తాచెదారం వాటర్ బాటిళ్లుఇతర వ్యర్థ పదార్థాలు ఉండడం తో అవి నిరుపయోగంగ మారాయి. కొన్నిచోట్ల ఏదో మొక్కుబాడిగా ఓసారి తొట్టిలో నీరు నింపి చేతులు దులుపుకున్నారు. పశువులు దాహార్తికి కటకట మంటున్నాయి. ఈ తొట్టిలలో దోమలు క్రిమి కీటకాలు చేరి దుర్వాసనతో నిండి ఉన్నాయి. ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో పశువుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటుచేసిన నీటి తొట్టెలు నిరుపయోగంగా ఉండడాన్ని రైతులు పశుపోషకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ నీటి తొట్టెలు మూగజీవాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

# చౌడేపల్లిలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**చౌడేపల్లి – ఆంధ్రనాడు, జూలై 10:** మండల కేంద్రమైన చౌడేపల్లిలో గల షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పృథ్వి నవీన్ ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయాన్నే విశేష అభిషేకము, కాకడ హారతి, అనంతరం భక్తుల నుంచి సాయిబాబా పాలాభిషేకం స్వీకరించారు. ఆలయంలో గల షిరిడి సాయిబాబా విగ్రహానికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. వీటితోపాటు ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో దివ్యాంగ సుందరంగా అలంకరించారు. శిరిడి సాయిబాబా విగ్రహ దాత బోయకొండ మాజీ చైర్మన్ ఎస్కె రమణారెడ్డి, ఆయన సతీమణి రతీదేవి, కుమారుడు రాజశేఖర్ రెడ్డి, కోడలు స్నేహ రెడ్డి, మనువడు హరి రుద్రంశ రెడ్డిలు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా వారి ఆధ్వర్యంలో పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వీటితోపాటు ఆలయంలో ఆలయం ముందు నిర్వహించిన అలంకరణలు ఆయనచే నిర్వహించబడ్డాయి. సాయంత్రం షిరిడి సాయిబాబా విగ్రహాన్ని పట్టణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పట్టణంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మెగా ప్యారెంట్స్ మీటింగ్‌లో టీడీపీ అధ్యక్షులు బిఎం రాధకిషోర్ గౌడు

- బిఎం కు అపూర్వ స్వాగతం పలికిన పిల్లలు




**బైరెడ్డిపల్లి – ఆంధ్రనాడు, జూలై 10:** మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో మెగా ప్యారెంట్స్ 2.0 కార్యక్రమం చురుగ్గా సాగింది. గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి మండల అధ్యక్షులు బి ఎం రాధకిషోర్ గౌడు, పలమనేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు భువన చంద్ర గౌడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కిషోర్ గౌడు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలనుకుంటే తరచూ పాఠశాలలకు వెళుతూ ఉండాలన్నారు. ఉపాధ్యాయులతో వారి పిల్లల చదువుతున్న తీరును అడిగి తెలుసుకుంటూ ఉండాలన్నారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు భాగస్వామ్యం ఎంతో అవసరమని భావించి దీనిని సార్థకం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మెగా టీచర్ మీటింగ్ ను రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల మరియు ఇంటర్మీడియట్ కళాశాలలో ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాలలకు రావడం తమ బాధ్యతగా భావించాలన్నారు. తల్లిదండ్రులు ఆర్థికంగా వెనుకబడిన కూడా వారి పిల్లల ప్రయోజకులు అయితే వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. పిల్లల ప్రతికదలికపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలన్నారు. సోషియల్ మీడియా, మొబైల్ వాడకంపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థులలో పొట్టితత్వం ఎక్కువగా ఉందని, ఈపోటీలో నెగ్గాలంటే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన పట్టుదల, కృషి ఉండాలన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కూడా కార్పొరేట్ తరహాలో విద్య అందాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా బడ్జెట్లో ఎక్కువ మొత్తంలో విద్యా వ్యవస్థ కోసం ఖర్చు చేస్తున్నదన్నారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించు కోవాలన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. భువనచంద్ర గౌడు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలు బాగా చదువుకోవాలని ఆరోగ్యంగా సత్ప్రవర్తనతో ఉండాలన్నారు. కొంతమంది తల్లిదండ్రులు వారి పిల్లలకు అవసరం లేకపోయినా మొబైల్ ఫోన్లు, మోటార్ బైక్ లు కొనిస్తున్నారన్నారు. పిల్లలు విద్యార్థి దశలో సోషల్ మీడియాకు మొబైల్ కు బానిసలు కావడం వలన ఆటలకు దూరమవు తున్నారన్నారు. దీని కారణంగా శారీరక, మానసిక ఉల్లాసం కోల్పోతున్నారన్నారు. పిల్లల చేతికి మొబైల్ ఫోన్లు ఇవ్వడానికి బదులుగా వారిని మైదానంలో ఆటలాడనిస్తే శారీరకంగా దృఢంగా అవుతారన్నారు. దీంతోపాటు విద్యార్థులకు కల్తీ లేని పౌష్టికాహారంఅందించాలన్నారు. పిల్లలతో తల్లిదండ్రులు కాసేపు ప్రేమగా మాట్లాడితే వారి కష్టాలు ఇబ్బందులను తెలుసుకోవచ్చు అన్నారు. తల్లిదండ్రులు వారి ఆశయాలను విద్యార్థులపై రుద్దవద్దని వారికి నచ్చినట్లుగా చదువుకోనివ్వాలని తెలిపారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు అనుక్షణం ఒక కంట కనిపెడుతూ ఉండాలని సూచించారు. అనంతరం మొక్కలు నాటారు, ఈ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎం రాధా కిషోర్ గౌడు, భువన చంద్ర గౌడు, టీచర్స్, ఎంపీడీఓ రాజేంద్ర బాలాజీ తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# మెగా పీటీఎం చారిత్రాత్మకం



**చంద్రగిరి – ఆంధ్రనాడు, జూలై 10:** కూటమి ప్రభుత్వ పాలనలో 2.0 మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశ నిర్వహణ ఎంతో చారిత్రాత్మకమైనదని టిడిపి సీనియర్ నాయకుడు సక్కరీరు నుంజయ రెడ్డి అన్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు చంద్రగిరి ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాలలలో గురువారం నాడు 2.0 మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పిటియం)ను ఘనంగా నిర్వహించారు. పిల్లల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్రను గుర్తు చేస్తూ, వారితో నేరుగా ముఖాముఖి సంభాషించే ఈ సమావేశం ఆద్యాంతం ఎంతో ఆశా జనకంగా సాగింది.రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పెద్దపీట వేస్తున్నారని సమావేశంలో జూనియర్ ఇంటర్ బాలికల ప్రిన్సిపాల్ రాజశేఖర్ రెడ్డి, పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు లలిత కుమారి, భాస్కర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల హాజరు, ప్రగతి, ప్రవర్తన, పరీక్ష ఫలితాల గురించి వివరాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు సమీక్షించు కోవాలని చెప్పారు. తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేసారు. కొన్ని విద్యా అవసరాలు, వసతుల విషయంలో మెరుగుదల అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో సమావేశం మరింత ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి స్వాగతం



**రేణిగుంట – ఆంధ్రనాడు, జూలై 10:** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గురువారం రాక సందర్భంగా రేణిగుంట విమానాశ్రయంలో బిజెపి నాయకులు స్వాగతం పలికారు. తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బిజెపి నాయకుడు కోలా ఆనంద్ ఆయన్ని సాలువా కప్పి సత్కరించారు.

Printed, Published Edited and Owned by M.HARIBABU, Printed at AKSHARA PRINTERS, 1st Floor, SSS Complex, Air Bypass Road, Tirupati Town, Tirupati District, A.P., Published at AKSHARA PUBLICATIONS, Tirupati, Editor : M.Hari Babu , Cell : 9490400684, RNI: 2009/28733